RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440



తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 118 పేజీలు: 08 ఆదివారం12అక్టోబర్2025




## టీ స్క్వేర్ తెలంగాణ ఐకానిక్‌గా ఉండాలి

ప్రజా గొంతుక డెస్క్ స్క్వేర్ భవనం అనేది ఐకానిక్ బిల్డింగ్‌లా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. దీనికి సంబంధించి నవంబర్ నెల చివరి నుంచి పనులు ప్రారంభం కావాలని ఆదేశించారు.సీఎం రేవంత్ మాట్లాడుతూ.. 'టీ స్క్వేర్ నిర్మాణం లో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.. పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి.. టీ స్క్వేర్ లో ఆపిల్ లాంటి ఇంటర్నేషనల్ బ్రాండ్స్ తమ ఔట్లెట్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి. యుటిలిటీ జోన్ ఏర్పాటు చేయాలి. టీ స్క్వేర్ 24 గంటల పాటు పని చేయాలి. ఏఐ హబ్ తాత్కాలిక ఏర్పాటు కోసం ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్‌లో భవనాలను పరిశీలించాలి. ఏఐ హబ్ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలి. ఏఐ హబ్‌లో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన సంస్థల ప్రతినిధులతో బోర్డు ఏర్పాటు చేయాలిలిఅని సూచించారు.



## బీసీ రిజర్వేషన్ కు కట్టుబడి ఉన్నాం

ప్రజా గొంతుక డెస్క్ బీసీ రిజర్వేషన్ లకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, ఈ అంశాన్ని వదిలేయకుండా సుప్రీంకోర్టుకు వెళ్లి అప్పీలు చేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. రిజర్వేషన్ల విషయంలో అక్కడ వెసులు బాటు దొరుకుతుందనే ఆశాభావంతో తామున్నామని మహేశ్ గౌడ్ అన్నారు. రిజర్వేషన్ లు అడ్డుకోవడంతో అసలైన ముద్దాయి బీజేపీ యేనని ఆ పార్టీపై ఆయన దుమ్మెత్తి పోశారు. బీజేపీ, బీఆర్ఎస్ లు కలిసే బీసీ రిజర్వేషన్లను అడ్డుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాయని మహేశ్ ఆరోపించారు. బీసీ ల రిజర్వేషన్ ఫైల్ గవర్నర్ దగ్గర బిల్లు పెండింగ్ లో ఉంచారన్నారు. గవర్నర్ ను నియమించేది ఎవరో అందరికీ తెలిసిందేనన్నారు. మూడు చట్టాలు, ఒక ఆర్డినెన్సు గవర్నర్ వద్ద ఇంకా పెండింగ్ లో ఉన్నాయన్నారు. బీసీలకు నోటి దాకా వచ్చిన ఫలాలను అడ్డుకుంటున్నారని ఇది బీసీ సమాజం గమనిస్తోందని మహేశ్ అన్నారు.




## నల్లమల పులి కాదు పిల్లి..

ప్రజా గొంతుక డెస్క్ రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు.. నల్లమల పిల్లి అని మాజీ మంత్రి హరీశ్‌రావు సెటైర్లు వేశారు. కింద గోదావరి నీళ్లు ఏపీ తీసుకుపోతే..పైన కృష్ణా నీళ్లు కర్ణాటక తీసుకుపోతే, మన బ్రతుకు ఏం కావాలి అని హరీశ్‌రావు ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.రేవంత్ రెడ్డి మొన్న మల్లికార్జున ఖర్గేను పరామర్శించడానికి కర్ణాటకకు వెళ్లినప్పుడు, ఆలమట్టి డ్యాం ఎత్తు పెంపు గురించి సిద్ధరామయ్య, శివ కుమార్ దగ్గర మాట్లాడుతాడు అనుకున్నా. వాళ్ళ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అయినా రేవంత్ రెడ్డి మాట్లాడలేదు. ఆలమట్టి డ్యాం ఎత్తు పెంచితే తెలంగాణ ఎడారిగా మారుద్దని కనీసం బుద్ధి రేవంత్ రెడ్డికి లేదు. రాహుల్ గాంధీతో కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక ఫోన్ కూడా చేపించలేకపోతున్నాడు రేవంత్ రెడ్డి తెలంగాణ బాగోగుల గురించి కూడా పట్టించుకో అని హరీష్ రావు సూచించారు.

## క్యూకడుతున్న ఐటీ కంపెనీలు

ప్రజా గొంతుక డెస్క్ విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఈ దిశగా శరవేగంగా అడుగులు వేస్తున్నారు. అక్టోబర్ 12న విశాఖలో మొట్టమొదటి ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్ తో పాటు ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ కు శంకుస్థాపన చేయనున్నారు. ఈ ఏఐ ఆధారిత డేటా సెంటర్ రాక వల్ల భారతదేశ తదుపరి గ్లోబల్ డిజిటల్ గేట్ వేగా విశాఖ రూపుదిద్దుకోవడంతో పాటు సముద్రపు కేబుల్ కనెక్టివిటీ, ఏఐ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయనుంది.





## నవంబర్ లో ఇందిరా మహిళా శక్తి చీరలు...

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలోని 65 లక్షల మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు నవంబర్ 15 నాటికి ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీకి సిద్దం చేయాలని వ్యవసాయ, చేనేత, జౌళీశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

## జనం మధ్య నుంచే వచ్చా



ప్రజా గొంతుక డెస్క్ నేను కులం పేరు చెప్పుకొని రాజకీయాల్లోకి రాలేదు.. జనం మధ్య నుంచే వచ్చాను' అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చెప్పుకొచ్చారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం12అక్టోబర్2025

# భవన నిర్మాణ కార్మిక పెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా



-రాధారాపు మల్లేశం ఎన్నిక భువనగిరి ప్రజా గొంతుక ప్రతినిధి తెలంగాణ బిల్డింగ్ ఆదర్ కన్స్ట్రక్షన్ ఫెడరేషన్ (%జఔఖీ×%) భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుగా వలిగొండ మండలం మునగాల తుర్కపల్లి గ్రామానికి చెందిన రాధారపు మల్లేశం ఎన్నికయ్యారు ఈనెల 8 9 తేదీల్లో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బిల్డింగ్ ఆదర్ కన్స్ట్రక్షన్ ఫెడరేషన్ 4వ రాష్ట్ర మహాసభలు జరిగాయి ఈ మహాసభల్లో మండల పరిధిలోని మునగాల తుర్కపల్లి గ్రామానికి చెందిన రాధారపు మల్లేశం రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు ఆయన ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కోశాధికారిగా పనిచేస్తున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై భవిష్యత్తు పోరాటాలను నిర్మించాలని మహాసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసిందన్నారు వెల్ఫేర్ బోర్డు పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించే జీవో 12 ను సవరించి బోర్డు ద్వారా అందించాలని డిమాండ్ చేశారు లేబర్ కోట్లను రద్దు చేయాలని 1996 కేంద్ర చట్టం 1998 చట్టం 1979 వలస కార్మికుల చట్టాలను రక్షించాలని డిమాండ్ చేశారు భవన మరియు ఇతర నిర్మాణరంగా కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని పని ప్రదేశంలో మహిళా కార్మికులపై జరుగుతున్న దాడులు అరికట్టి రక్షణ కల్పించాలని కోరారు వెల్ఫేర్ బోర్డులో జరుగుతున్న నిధుల దుర్వినియోగం పైన సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు భవిష్యత్తులో ఈ మండలంలో భవన నిర్మాణ కార్మికులందరినీ ఐక్యం చేసి వారి సమస్యలపై పోరాటాలను ఉదృతం చేస్తామని అన్నారు



# మూడున్నర లక్షల రూపాయల ఎల్ఓసి అందజేసిన నవీన్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 11 :మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రానికి చెందిన జంగం రాజు భార్య జంగం జ్యోతి అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. వారి విజ్ఞప్తి మేరకు వైద్య ఖర్చుల నిమిత్తం నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ ఆవుల రాజిరెడ్డి సహకారంతో, 3,50,000 మూడు లక్షల యాభై వేలు ఎల్ఓసిని అందజేసిన శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పులిమామిడి నవీన్ గుప్తా అడగగానే ఆపదలో ఆదుకొని సహాయం చేసిన ఆవుల రాజిరెడ్డి కి, నవీన్ గుప్తా కి,జంగం రాజు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.



# శ్రీకృష్ణ నగర్ కాలనీ నూతన కమిటీని సన్మానించిన తుంగతుర్తి రవి

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీకృష్ణ నగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. శ్రీకృష్ణ నగర్ కాలనీ నూతన అధ్యక్షుడుగా దేవేందర్ వేముల, ఉపాధ్యక్షుడిగా జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఆది చంద్రారెడ్డి, జాయింట్ సెక్రటరీగా సురేష్, కోశాధికారిగా కే శ్రీ పాల్, సలహాదారులుగా వెంకట్ రెడ్డి, వినోద్,రాజేష్ ఎన్నుకోవడం జరిగినది. నూతన కమిటీ ఎన్నుకున్న సందర్భంగా పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలకతీతంగా కాలనీ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా నూతన కమిటీ సభ్యులు కృషి చేయాలని సూచిస్తూ, కాలనీ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తుంగతుర్తి రవి అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాలనీవాసులు యువకులు పాల్గొనడం జరిగినది



# మానవత్వం చాటుకున్న ప్రభుత్వ ఉపాధ్యాయురాలు రోజారాణి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం) (ప్రజా గొంతుక న్యూస్)అక్టోబర్/11 తాటిగూడెం గ్రామం చెందిన కొమరం నాగేశ్వరరావు (40) అనారోగ్యం తో ఇటీవల హైదరాబాద్ గాంధీ ప్రభుత్వ హాస్పటల్లో మృతి చెందారని అతనికి భార్య ముగ్గురు కూతుళు ఉన్నారు ఆ కుటుంబం పెద్దదిక్కును కోల్పోవడంతో దిక్కతోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబ పరిస్థితి తెలుసుకుని ఎంతో బాధపడుతూ హృదయ విధానకర సంఘటన గుర్తు చేసుకుంటూ వాజేడు మండలం పెద్దగొల్లగూడెం గ్రామం ఏ జి హెచ్ ఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలు అయిన పూనెం రోజారాణి గారు ఆ కుటుంబంకు సహాయం చేయాలని ఉద్దేశంతో మానవతా దృక్పథంతో 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. కష్టాల్లో ఉన్న ప్రతి కుటుంబంకు అండగా నిలవాలని కష్టాలు ఎవరికీ చెప్పిరావు సమాజంలో జీవించే ప్రతి వ్యక్తి కూడా మానవతా విలువను కోల్పోకూడదని వారు తెలియజేశారు.




# సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

హ్యూమన్ రైట్స్ సొసైటీ సభ్యులు.. ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణం జిలుగుమాడు ముస్లిం మైనారిటీ కళాశాల (బాయ్స్) లో అవగాహన సదస్సు..కావాల్సిన సమాచారాన్ని పొందేందుకు సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని హ్యూమన్ రైట్స్ సభ్యులు కోట వెంకట్ కన్నెపోగు వెంకటేశ్వర్లు (కెవిఆర్) కోరారు..ఆర్టీఐ వారోత్సవాలలో భాగంగా వెంకట్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టం 2005 సంవత్సరంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి పౌరుడు నేరుగా ప్రభుత్వ కార్యాలయంలో రిజిస్టర్ పోస్టు ద్వారా సమాచారం ద్వారా ప్రతి సమాచారాన్ని కోరెందుకు అవకాశం ఉందన్నారు.చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా సద్వివినియోగం చేసుకోవాలన్నారు.ప్రజలకు కావలసిన సమాచారం తీసుకోనే హక్కు ఉంది ఇచ్చిన సమాచారానికి ఫిర్యాదు దారుడు తృప్తి చెందనిచో ప్రథమ అప్పీలేటు అధికారి సంబంధిత అధికారి ఆర్టీఐ కమిషన్ కు దరఖాస్తు చేసి పూర్తి సమాచారం పొందవచ్చున్నారు.సదరు అధికారి నిర్లక్ష్యం వహిస్తే రోజుకి 250 రూపాయల చొప్పున పెనాల్టీ కూడా విదించి ఫిర్యాదు దారుడికి అందిస్తారు.ఈ కార్యక్రమంలో అంజయ్య ఇన్చార్జి ప్రిన్సిపల్ రఫీ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ముగ్గురి పిల్లల నిబంధన తీసివేయాలి కోరారు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/11 గద్దల రామకృష్ణ. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసేందుకు ముగ్గురు పిల్లలు ఉండకూడదు అని ఉన్న నిబంధన ఎత్తివేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అశ్వాపురం మండల బీఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షుడు విజ్ఞప్తి చేశారు.అశ్వాపురం మండలం బీఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లిఖిత పూర్వకంగా విజ్ఞప్తి చేశానని . తన విజ్ఞప్తిలో తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై అమలులో ఉన్న ముగ్గురు పిల్లల నిబంధన రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ నిబంధన వలన ప్రజాసేవ చేయాలనుకునే ఎంతోమంది సామాన్య ప్రజలు, వెనుకబడిన వర్గాల అభ్యర్థులు, మహిళలు పోటీ చేసే అవకాశాన్ని కోల్పోతున్నారని రాష్ట్ర ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి పౌరుడికి సమాన హక్కు ఉండాలి. పిల్లల సంఖ్య ఆధారంగా ఎవరి అర్హతను నిర్ణయించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. కుటుంబ నియంత్రణపై ఇప్పుడు ప్రజల్లో విస్తృత అవగాహన ఉందని అన్నారు

# పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/11



దోసపాటి కళ్యాణ్ కల్కి వివాహాన్ని పురస్కరించుకొని శనివారం అశ్వాపురం గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు ప్రముఖ వ్యాపారవేత్త ఎస్ కే టి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు ఉచితంగా దుస్తులు నిత్యం మండలంలోని అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు మండలం పరిధిలోని ఎవరు ఆపదలో ఉన్న నేనున్నా అంటూ ముందుకు వచ్చి వారికి ఏదో ఒక విధంగా సేవలందియడమే తన కర్తవ్యం గా భావిస్తూ ప్రజల మనల్ని పొందుతున్న దోసపాటి ఈరోజు మరొక మంచి కార్యక్రమంతో ముందుకు వచ్చి గ్రామపంచాయతీ పాచితం కార్మికులకి దుస్తులు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం అనంతరం పారిశుద్ధ కార్మికులు విచ్చేసి రావు ధన్యవాదాలు తెలియజేసిన అశ్వాపురం పారిశుద్ధ కార్మికులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# కవాలా సుజాత ని పరామర్శించిన మాజీ జడ్పీటీసీ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం ప్రజా గొంతుక అక్టోబర్/11 గ్రామ



పంచాయతీ లో గల కవాలా సుజాత రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పూర్తి చేసుకొని విశ్రాంతి నిమిత్తం ఇంటికి వచ్చిన విషయం తెలిసి వారి నివాసానికి వెళ్లి పరామర్శించి, యోగ క్షేమలు అడిగి తెలుసుకొని ఆర్థిక సహాయం %=ూ% :3000/- ( మూడు వేల రూపాయలు) అందజేసిన మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత , వారితో పాటు బిఆర్ఎస్పార్టీ మండల యాత్ అధ్యక్షులు గోనెల నాని, మాజీ జడ్పీటీసీ భూపల్లి నరసింహ రావు, మాజీ ఎంపీటీసీ జక్కం సర్వేశ్వరావు, తోకల సతీష్, కోట రమేష్, మాజీ వార్డ్ మెంబర్ సౌకత్ అలీ, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, మంద ప్రసాద్, తోకల శ్రీను,సంకూరి సతీష్, తోకల సాయి, గుండె సతీష్, కోట, సంతోష్, బర్ల సత్యనారాయణ, మరియు పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు

# వివాహ వేడుక కి హాజరైన బూర్గం పాడు మాజీ. పి ఏ సి ఎస్ చైర్మన్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/11పోతిరెడ్డి . వెంకటేశ్వరరెడ్డి సందేళ్ళ రామాపురం గ్రామ వాస్తవ్యులు తంగెళ్ల రామదాసు( లేటు) నాగలక్ష్మి దంపతుల కుమారుడు జంపు - అలివేణి ల వివాహ మహోత్సవ వేడుకకు హాజరై నవ వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన బూర్గంపాడు ఈ ఎక్స్ పిఏ. సి ఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి వారితో పాటు బాదం రమేష్ రెడ్డి, బాదం మణికంఠ రెడ్డి, సంజీవరావు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు




# మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చేబ్రోలు రమ ఆధ్వర్యంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు పరిశీలన

ప్రజా గొంతుక న్యూస్ బోనకల్/ ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ మధిర నియోజకవర్గం బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణ పనులను ఈరోజు సభందిత అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. పనులను త్వర తిగతిన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను కోరారు. పేద విద్యార్థులకు అందించే నాణ్యమైన విద్యను అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం, భట్టి విక్రమార్క ఎంతో కృషి చేస్తున్నారు. అందులో భాగంగానే ఈ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ ను నిర్మిస్తున్నారని తెలియజేశారు.ఈ నిర్మాణాన్ని భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గం లో అన్ని మండలాల్లో దశల వారిగా నిర్మిస్తారని పేర్కొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# భద్రతా ప్రమాణాలు పాటించని పరిశ్రమలపై ప్రభుత్వం ఉక్కుపాదం




కుత్బుల్లాపూర్ అక్టోబర్ 11 ( ప్రజా గొంతుక ) తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రతి పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని డైరెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ వై మోహన్ బాబుస్పష్టం చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో శనివారం జీడిమెట్ల ఇండస్ట్రియల్ అసోసియేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో కౌన్సిల్ అఫ్ ఈ హెచ్ ఎస్ ప్రొఫెషనల్స్ ( సి ఈ పి ) ఆధ్వర్యంలో పలు పరిశ్రమల ఉద్యోగులకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ తరగతులలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి పరిశ్రమలో ప్రతి కార్మికుడు భద్రత పట్ల శిక్షణ పొందేటట్లు యాజమాన్యం శిక్షణ తరగతులు నిర్వహించాలని ఈ తరగతుల వల్ల ప్రమాదాల నివారణ చాలావరకు తగ్గుతుందని ఆయన అన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఇచ్చే నివేదికలు ముఖ్యం కాదని అన్నారు. ప్రతి పరిశ్రమ జీరో ప్రమాదాల స్థాయికి చేరినప్పుడే పరిశ్రమ 100% అభివృద్ధి సాధించినట్లు అవుతుందని ఆయన అన్నారు. భద్రత ప్రమాణాలు పాటించని పరిశ్రమలపై ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తుందని వారిపై ఉక్కు పాదం మోపుతుందని ఆయన హెచ్చరించారు. ఉద్యోగుల శిక్షణ కొరకు కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం లేదని ఇంటర్నెట్లో భద్రత ప్రమాణాలపై విషయాలు తెలుసుకొని సైతం క్రింది స్థాయి ఉద్యోగులకు శిక్షణ ఇవ్వచ్చని ఆయన అన్నారు.కౌన్సిల్ అఫ్ ఈ హెచ్ ఎస్ ప్రొఫెషనల్స్ ( సి ఈ పి ) వారు నిర్వహిస్తున్న ఈ శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన వారిని అభినందించారు.కౌన్సిల్ అఫ్ ఈ హెచ్ ఎస్ ప్రొఫెషనల్స్ ( సి ఈ పి ) వ్యవస్థాపకులు, అధ్యక్షులు తపస్ సాహ మాట్లాడుతూ ....నాడు చిన్న వాట్సాప్ గ్రూప్ గా ప్రారంభమైన ఈ సంస్థ నేడు వేల మందితో నడుస్తుందని నిత్యం పరిశ్రమలలో ఎదుర్కొనే సమస్యల పట్ల శిక్షణ తరగతులు నిర్వహిస్తూ పారిశ్రామిక రంగాలలో చేసే ప్రతి ఉద్యోగులకు శిక్షణ లభించే విధంగా కృషి చేస్తుందని ఆయన అన్నారు. యాజమాన్యం భద్రత ప్రమాణాల విషయాలలో పూర్తిగా సహకరిస్తున్నాయని ఆయన అన్నారు.చిన్న చిన్న ఉద్యోగులతో ప్రారంభమైన ఈ సంస్థ చేసే ప్రతి శిక్షణా కార్యక్రమం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆరోబిందో అండ్ అపిటోరియా ఫార్మా ఈ హెచ్ ఎస్ జనరల్ మేనేజర్ అమర్ కూడాలే, బిఎస్ అండ్ బి సేఫ్టీ సిస్టమ్స్ చెన్నై రాష్ట్ర అధ్యక్షుడు బి జయ శంకర్, గ్రాన్యువల్స్ ఇండియా లిమిటెడ్ ఈ హెచ్ ఎస్ వైస్ ప్రెసిడెంట్ మెట్లపల్లి శ్రీనివాస్, త్రిఎం జనరల్ మేనేజర్ ఏ సందీప్ కుమార్, వియాష్ లైఫ్ సెన్స్ ఈ హెచ్ ఎస్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సాంసన్, కౌన్సిల్ అఫ్ ఈ హెచ్ ఎస్ ప్రొఫెషనల్స్ ( సి ఈ పి ) సభ్యులు ఏ సూర్య ప్రకాష్, ఈ తిరుపతి,పి రామకృష్ణ, చంద్రకాంత్, జి జగదీష్, ఏ మురళీకృష్ణ, హరిబుకీయ, తోపాటు సుమారు 72 పరిశ్రమల ప్రతినిధులు ఈ ఒకరోజు శిక్షణ తరగతులలో పాల్గొన్నారు. ఇలాంటి శిక్షణ తరగతులు నిర్వహించడం వల్ల పరిశ్రమలలో క్రింది స్థాయి వారికి తెలియజేయడానికి ఎంతగానో ఉపయోగపడతాయని శిక్షణలో పాల్గొన్న ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు.





# మహిళా ప్రాణాలను కాపాడిన డైల్ 100 కాల్

జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్ ప్రజాగొంతుక (హవేలీ ఘనాపూర్ అక్టోబర్ 11 ) హవెలి ఘనపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నింగ్సన్ పల్లి నుండి డయల్ 100కి కాల్ వచ్చింది. సమాచారం ప్రకారం, జ్యోతి అనే మహిళ తన ఇంటిలో ఆత్మహత్య ప్రయత్నం చేసుకుంటుందని సమాచారం అందించారు.తక్షణమే, వరప్రసాద్ (లడ్డు), జైయానంద్, రమేష్ ముగ్గురు 5 నిమిషాల్లో సంఘటన స్థలానికి చేరుకున్నారు. వరప్రసాద్ (లడ్డు) హెూం గార్డు వెంటనే స్పందించి గడ్డపర ద్వారా ఇంటి తలుపులను పగలగొట్టి, తక్షణ సిపిర్ చేసి, వరప్రసాద్ మరియు జైయానంద్ మరియు రమేష్ సహకారంతో మహిళను మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై నరేష్ కూడా ఆసుపత్రికి వెళ్లి ఆమెకు మెరుగైన వైద్యం అందించలని సూచించారు . ఈ అత్యవసరమైన, వేగవంతమైన స్పందన వల్ల మహిళ ప్రాణాలను కాపాడినందుకు జిల్లా ఎస్పీ వరప్రసాద్(లడ్డు), జైయానంద్, రమేష్ ను అభినందించారు.

# అక్టోబర్ 14న భద్రాచలంలో భద్రగిరి ప్రదక్షిణ



గజ్వేల్ అక్టోబర్ 11 ( ప్రజా గొంతుక )అక్టోబర్ 14న భద్రాచల దేవస్థానంలో శ్రీరామచంద్రుని జన్మ నక్షత్రాన్ని (పునర్వసు) పురస్కరించుకొని మంగళవారం ఉదయం భద్రాచల దేవస్థానం ఆధ్వర్యంలో భద్రగిరి ప్రదక్షణ ఉంటుందని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు తెలిపారు.ఈ దైవ కార్యక్రమంలో భక్తులందరు వేలాదిగా పాల్గొని సీతారాముల కృపకు పాత్రులు కావాలన్నారు. రామనామం అజేయమైందని శ్రీరామ అంటే సమస్త శుభాలు కలుగుతాయన్నారు.రామ నామాన్ని మించిన నామం మరొకటి లేదన్నారు. ప్రతిరోజు రామ నామాన్ని లిఖించి తరించాలని భక్తులకు పిలుపునిచ్చారు.



# బిఆర్ఎస్, బీజేపీ ల కుట్ర వలనేబీసీలకుఅన్యాయం.మం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/11డల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు: ఓరుగంటి.బిక్షమయ్య . అశ్వాపురం: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఓరుగంటి బిక్షమయ్య మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశంతో శాస్త్రీయంగా కులగణన సర్వే నిర్వహించడంతో పాటుగా, బీసీ బిల్లును అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన చట్టాలే బీసీ రిజర్వేషన్లకు ఊరి తాడుగా మారిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో బీఆర్ఎస్, బీజేపీ లకు బీసీల పట్ల చిత్త శుద్ధి లేదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీసీ బిల్లుకు అడ్డు చెప్పడంతో నే రాష్ట్ర గవర్నర్ ఆరు నెలలుగా బీసీ బిల్లును పెండింగ్ లో పెట్టాడని ఆరోపించారు. బీసీల నోటి కాడి ముద్ద లాక్కన్న బీజేపీ, బీఆర్ఎస్ లకు ప్రజా క్షేత్రంలో తగిన శాస్తి తప్పదని జోస్యం తెలిపారు.



# ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం

ప్రజా గొంతుక/ హైదరాబాద్/ అక్టోబర్/ 11 బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను వరంగల్ ఉర్సుగుట్టకు చెందిన నరకాసుర వధ ఉత్సవ కమిటీ ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. దీపావళి పర్వదినం సందర్భంగా వరంగల్ ప్రతాప్ నగర్ ఉర్సుగుట్టలో జరిపే నరకాసుర వధ ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా ఎంపీ రవిచంద్ర ను కమిటీ అధ్యక్షుడు మరుపల్ల రవి, ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవి, కోశాధికారి మరుపల్ల గౌతమ్ తదితరులు ఆహ్వానించారు.దీపావళి సందర్భంగా ఈనెల 19వతేదీ ఆదివారం రాత్రి 8 గంటలకు 58 అడుగుల ఎత్తు గల నరకాసుర విగ్రహాన్ని అత్యంత శక్తివంతమైన బాణాసంచాతో దహనం చేయడం జరుగుతుందని ఎంపీ రవిచంద్రకు వారు తెలిపారు.తమ ఉత్సవ కమిటీ ఆధ్వర్యాన గత 23 ఏండ్లుగా జరుపుతున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా కోరుతూ శనివారం మధ్యాహ్నం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో ఎంపీ వద్దిరాజును కలిసి ఆహ్వానపత్రికను అందజేయగా,ఆయన సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్రను కలిసిన వారిలో కమిటీ ప్రముఖులు వనం కుమార్,శెట్టి మోహన్,అన్న కుమారస్వామి,తవుటం నర్సింహా,అవునూరి అయిలేశం,మరుపల్ల శివ,గౌడ రామ్,తౌటం సతీష్,ద్రౌపతి సురేష్ తదితరులు ఉన్నారు.



# చికోటి ప్రవీణ్‌ను కలిసిన షాపూర్ నగర్ మిత్రులు

హైదరాబాద్ అక్టోబర్ 11 ( ప్రజా గొంతుక ) దసరా దీపావళి పర్వదినాల సందర్భంగా షాపూర్ నగర్ శివ మిత్రులు ప్రముఖ సామాజిక కార్యకర్త చికోటి ప్రవీణ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.తిరుమల లడ్డు అందజేస్తూ పండగ శు భాకాంక్షలను తెలియజేశారు.ఈ సందర్భంగా చికోటి ప్రవీణ్ మాట్లాడుతూ.... "స్నేహం అనేది జీవితంలో అత్యంత విలువైన బంధమని ఆ బంధంలో ఎప్పుడూ రాజీ పడకూడదని నిజమైన స్నేహం అంటే పరస్పర గౌరవం, నమ్మకం, విశ్వాసం మీద నిలదొక్కుకోవాలి" అని పేర్కొన్నారు.ఆయన స్నేహితులు మాట్లాడుతూ....ప్రవీణ్ ఎల్లప్పుడూ సమాజంలో సానుకూల ఆలోచనలకు ప్రేరణగా నిలుస్తారు. ప్రతి పండుగను స్నేహం, ఐక్యత, ఆనందంతో జరుపుకోవాలన్న ఆయన సందేశం అందరికీ ఆదర్శం అని అన్నారు.ఈ సందర్భంగా షాపూర్ శివ మిత్రులు చికోటి ప్రవీణ్‌తో కలిసి దసరా , దీపావళి పర్వదినాల శుభాకాంక్షలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో యాంటి కరప్షన్ కోర్డినేటర్ అనుగుల శివ కుమార్ బాలాజీ సురారాం శ్రీ బాలాజీ మోటార్స్,విక్కీ, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



# తుమ్మ సరోజన కుటుంబాన్ని పరామర్శించిన సమ్మి గౌడ్‌చిలువేరు

ప్రజాగొంతుక/ కేసముద్రం /అక్టోబర్/ 11 కేసముద్రం మున్సిపాలిటీ కిష్టాపురం కి చెందిన తుమ్మ పరమేశ్వర్ మాతృమూర్తి తుమ్మ సరోజన ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలిసిన వెంటనే వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి సరోజన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రగాఢ సానుభూతిని తెలిపి పరమేశ్వర్ కి మనోధైర్యాన్ని కల్పించారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత కాంగ్రెస్ మండల నాయకుడు చిలువేరు సమ్మయ్య గౌడ్.కార్యక్రమంలో సమ్మి గౌడ్ ఫౌండేషన్ గౌరవ హోదారులు సామల నర్సయ్య, ఎర్రం శెట్టి అశోక్,చాగంటి రామ్, మోడెం రాజు,రవి,శీను మహేందర్,నాని,సిద్దు తదితరులు పాల్గొన్నారు.




# పోగుట్టుకున్న చరవాణి లను బాధితులకు అందజేసిన - ఎస్సై. నందీకర్,కానిస్టేబుల్ విజయరాజు

ప్రజా గొంతుక (మల్దకల్) అక్టోబర్ 11: మల్దకల్ మండలం లోని ఆయా గ్రామాలకు చెందిన నందకిశోర్ మద్దెల బండ, కృష్ణయ్య సద్దలోనిపల్లి, మరియు సురేంద్ర పెద్దొడ్డి గ్రామాలకు సంబంధించిన వారి సెల్ ఫోన్ లు కొన్ని నెలల క్రితం పోగొట్టుక పోవడంతో వారు అప్పట్లో మల్దకల్ పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ చేశారు. దీనిపై మల్దకల్ ఎస్సై. నందీకర్ కేసును దర్యాప్తు చేపట్టి కానిస్టేబుల్ విజయరాజు ద్వారా సిగ్నల్ ను ట్రెస్ చేయించి సెల్ ఫోన్ లను రికవరీ చేయించి బాధితులకు అందజేశారు.సెల్ ఫోన్ బాధితులు ఎస్సై. నందీకర్ , కానిస్టేబుల్ విజయరాజు కు కృతజ్ఞతలు తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం12అక్టోబర్2025



## బంగారు నంది అవార్డు అందుకున్న రాజీపేట నాగేష్ ముదిరాజ్.

మక్స్ గ్లోబల్ పౌండేషన్ ఆధ్వర్యంలో నంది అవార్డు అందజేత. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 11: మెదక్ జిల్లా.మండల కేంద్రమైన శివంపేటకు చెందిన జర్నలిస్ట్ అక్షరవిజేత పత్రిక విలేకరి రాజీపేట నాగేష్ ఉత్తమ జర్నలిస్ట్ గా బంగారు నంది అవార్డు ను అందుకున్నారు. శుక్రవారం మక్స్ గ్లోబల్ పౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని నందమూరి తారకరామారావు కళా ప్రాంగణం లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ వేడుకలలో తెలంగాణ సంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల గద్దర్,ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ రావు దంపతుల చేతుల మీదుగా జర్నలిస్ట్ నాగేష్ కు ఉత్తమ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల గద్దర్ మరియు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రతి నిత్యం ప్రజా సమస్యలను ప్రభుత్వం ద్రుష్టికి తీసుకెళ్లడంలో ఎనలేని కృషి చేసిన జర్నలిస్టు సేవలను గుర్తించిన మక్స్ గ్లోబల్ పౌండేషన్ ఉత్తమ అవార్డులను అందించడం అభినందనీయమని అన్నారు. అవార్డు అందుకోవడమంటే మరింత బాధ్యతలు పెరిగినట్లేనని అందుకు అనుగుణంగా ప్రజల అవసరాలను గురించి వార్త కథనాలను తయారు చేయాలనీ సూచించారు. బంగారు నంది అవార్డు గ్రహీత రాజీపేట నాగేష్ మాట్లాడుతూ అవార్డు అందుకోవడం తనకేంతో సంతోషంగా ఉందని, అవార్డు అందించిన మక్స్ గ్లోబల్ పౌండేషన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో గ్లోబల్ పౌండేషన్ ఎగ్జీ క్యూటివ్ డైరెక్టర్ దినేష్ చర్లపల్లి, ఫౌండర్ కాజా సాబ్ , ప్రెసిడెంట్ నీరజ గోని,మా టీవీ బిగ్ బాస్ 7 విన్నర్ పల్లవి ప్రశాంత్, అక్షర విజేత పత్రిక పేపర్ ఎడిటర్ డాక్టర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## బాలికలు ఉన్నతంగా ఎదగాలి

జగిత్యాల జిల్లా అక్టోబర్ 11 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలొ శనివారం రోజున మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి అడ్లూరి కాంత కుమారి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించడం జరిగింది. బాలిక విద్య మరియు సాధికారత అనే శీర్షిక ఆధారంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంత కుమారి మాట్లాడుతూ బాలికలు జనాభాలో బాలుర తో సమానంగా ఉన్నప్పటికీ విద్యలో మరియు ఉద్యోగాలు సాధించడంలో కూడా ముందుండాలని, ఆడపిల్లలు బాగా చదువుకొని తమ కాళ్లపై నిలబడాలని అందుకోసం ఖచ్చితంగా ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్యాన్ని చేరేవరకు పోరాడాలని, ముఖ్యంగా సోషల్ మీడియా పట్ల సెల్ పోన్ వాడకం పట్ల జాగ్రత్త వహించాలని తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలని, జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంతో ఎదుర్కోవాలని, సమాజంలో ఇతరులకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధాన అధ్యాపకురాలు జ్యోతి,లీడ్ ఇండియా శిక్షణ తెలంగాణ మేనేజర్ ప్రముఖ వ్యక్తిత్వవికాస నిపుణులు తాడూరి శ్రీనివాస్ ఆచార్య టీచర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## సెలర్ పోర్టల్ ద్వారా మొబైల్ ను కనిపెట్టి బాధితునికి అప్పగించిన రామకృష్ణాపూర్ పోలీసులు.

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ శనివారం పట్టణ ఎస్సై రాజశేఖర్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ పురుషోత్తం గంగులు యాదవ్ (జర్నలిస్ట్) జూలై నెలలో తన యొక్క ఒప్పో ఫ్ 29 మొబైల్ ప్రయాణం చేస్తున్నా సమయంలో ఎక్కడో పడిపోయినదని ఆన్లైన్ లో ఫిర్యాదు చేయగా, అట్టి ఫిర్యాదు ఆధారంగా అత్యాధునిక టెక్నాలజీ ఆధారంగా మొబైల్ ఉన్నటువంటి ప్రదేశాన్ని సెలర్ ద్వారా కనుక్కొని, అట్టి మొబైల్ ను స్వాధీనం చేసుకోని, బాధితుడికి పోలీస్ స్టేషన్ లో ఎస్.ఐ.. రాజశేఖర్ అందించాడు.

## మెదక్ ఎంపీ రఘునందన్ రావుపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి:బీజేపీ జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్

ప్రజాగొంతుక (పాపన్నపేట అక్టోబర్ 11 ) బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావుపై ఎంఐఎం అనుభంద సంస్థ మజిలీస్ బచావో తహరిక్ స్పోక్స్ పర్సన్ అంజాదుల్లా ఖాన్ చేసిన వాక్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ అన్నారు. శనివారం రోజు ఏడుపాయల వన దుర్గామాత సన్నిధిలోఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల ఐదో తేదీన ఏడుపాయలలో ఇరు వ్యాపార కుటుంబాల మధ్యలో జరిగిన ఘర్షణ నేపథ్యంలో ఒక వ్యక్తి మరణించారని మరణించిన మహబూబ్ కుటుంబాన్ని పరామర్శించడానికి వచ్చిన మజిలీస్ బచావో తహరిక్ స్పోక్స్ పర్సన్ అంజాదుల్లా ఖాన్ మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు పై అనుచిత వ్యాఖ్యలు చేసారని దుయ్యాబట్టారు.కాంగ్రెస్ ఎమ్మెల్యేను పొగుడుతూ బిజెపి ఎంపీపై విషం కక్కుతూ ఎంపీగా రఘునందన్ రావు గెలిచిన తర్వాతనే మతకల్లోలాలు మెదక్లో హెచ్చు మీరాయని అసంబద్ధమైన వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూన్నా మ్మన్నారు.బిజెపి మండల శాఖ అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి ఆధ్వర్యంలో పాపన్నపేట పోలీస్ స్టేషన్లో అతనిపై ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ మతసామరస్యంతో ఉన్న పల్లెలపైన ముస్లిం ఆర్గనైజేషన్ తమ విషపు పడగా విప్పడం జరిగిందని బాధిత కుటుంబాన్ని పరామర్శించడం తప్పులేదనీ ఆముసుగులో బిజెపి నాయకులపై ఈ రకమైన వివాదాస్పద వ్యాఖ్యలు చేసి తద్వారా మతకల్లోలాలను పల్లెటూర్లలో కూడా రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని వారు చేస్తున్న కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నామని,తక్షణమే ఈ వ్యాఖ్యలపై తగు చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. హిందూ ధర్మం సనాతన ధర్మం ఇలవేల్పు వనదుర్గా మాత సన్నిధిలో ఇకమీదట ఇతర మతాలకు సంబంధించిన వ్యక్తులు గాని సంస్థలు గాని ఎట్టి పరిస్థితుల్లో వ్యాపార సంబంధిత కార్యకలాపాలు జరగకుండా నిషేధించాలని ఎండోమెంట్ శాఖకు బిజెపి మెదక్ జిల్లా ఆధ్వర్యంలో మెమోరాండం జేయడం జరిగిందన్నారు.అతి త్వరలో ఈవిషయంపై స్పందించి అన్యమతస్తులను ఏడుపాయల నుండి పంపించకపోతే హిందూ సంఘాలు,బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని బిజెపి నాయకులు హెచ్చరించారు.అనంతరం జరిగే పరిణామాలకు ఎండోమెంట్ డిపార్ట్మెంట్ వారే బాధ్యత వహించవలసి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్,కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి రంజిత్ రెడ్డి,మెదక్ జిల్లా నాయకులు పాపన్నపేట మండల కమిటీ నాయకులు కొల్చారం మండల కమిటీ నాయకులు పెద్ద ఎత్తున బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.





## గొల్లపల్లి మండలంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ డే

జగిత్యాల జిల్లా అక్టోబర్ 11 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో నేడు నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం ఆర్టిఐ వారోత్సవాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ చైర్మన్ అయిల్నేని శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.సమాచార హక్కు చట్టం యొక్క ఆవశ్యకతను, ప్రాముఖ్యతనుసమాచార హక్కు చట్టం అనేది దేశంలోని ప్రతి పౌరుడికి లభించిన అత్యంత శక్తివంతమైన సాధనం.ఇది ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకతను పెంచి,ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేస్తుందని అలాగే అవినీతి నిర్మూలనకు అస్త్రంల పనిచేస్తుంది ప్రభుత్వ పాలనలో, సంక్షేమ పథకాల అమలులో జరుగుతున్న అవినీతిని, అక్రమాలను ప్రశ్నించడానికి, వెలుగులోకి తీసుకురావడానికి ఆర్టిఐ చట్టం ఒక ముఖ్యమైన అస్త్రం అని తెలిపారు.ప్రజలు చైతన్యవంతులు కావాలి కేవలం చట్టం ఉంటే సరిపోదని,ప్రజలు చైతన్యవంతులై తమ హక్కులను వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతీ పౌరుడు తమ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, నిధుల కేటాయింపులు, పథకాల వివరాలు తెలుసుకోవడం ద్వారానే నిజమైన సామాజిక బాధ్యత నెరవేరుతుందని అన్నారు.ప్రభుత్వ అధికారుల బాధ్యత సమాచారాన్ని కోరినప్పుడు ప్రభుత్వ అధికారులు సకాలంలో, స్పష్టమైన వివరాలను అందించే బాధ్యతను గుర్తుంచుకోవాలని, పారదర్శకంగా వ్యవహరించాలని ప్రజలకు ఒక ముఖ్యమైన సందేశాన్ని అందించారు. ప్రజలకు ఆర్టిఐ ద్వారా సమాచారం పొందడంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, అలాగే మానవ హక్కులకు సంబంధించిన ఎలాంటి న్యాయపరమైన సందేహాలు ఉన్నా, నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ను సంప్రదించవచ్చని తెలిపారు. మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన ఎలాంటి న్యాయపరమైన సందేహాలు లేదా ఫిర్యాదులు ఉన్నా, ప్రజలకు న్యాయం అందించేందుకు కౌన్సిల్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ హక్కుల గురించి అవగాహన పెంపొందించుకోవాలని, తద్వారా పారదర్శక పాలనలో భాగస్వాములు కావాలని శ్రీనివాసరావు ఆకాంక్షించారు.ఈ అవగాహన కార్యక్రమంలో స్టేట్ చైర్మన్ నక్క గంగారాం, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ నక్క రమేష్, జగిత్యాల జిల్లా మహిళా జనరల్ సెక్రటరీ పద్మ, జగిత్యాల జిల్లా మహిళ కన్వీనర్ శైలజ, జగిత్యాల జిల్లా ఇంచార్జి సంగేమ్ ముత్తయ్య,గొల్లపల్లి మండలం ప్రెసిడెంట్ నరహరి, మండల ప్రధాన కార్యదర్శి చంద్రయ్య, జగిత్యాల జిల్లా వైస్ ప్రెసిడెంట్ సతీష్ మండలం ఎక్స్యూటివ్ మెంబెర్ రామ్ చందర్సామాజిక కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి వంటరిగానే పోటీ చేస్తుంది

డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి చౌటుప్పల్బీ (ప్రజా గొంతుక న్యూస్) భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ శాఖ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో చౌటుప్పల మున్సిపల్ ముఖ్య నాయకుల మరియు బూత్ అధ్యక్ష కార్యదర్శుల సమావేశం హెూటల్ హైవే 9 లో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో నల్లగొండ జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్: నాగం వర్షిత్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. త్వరలో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ కి ఎవరితోటి ఎలాంటి పొత్తులు లేకుండా చౌటుప్పల్ అన్ని వార్డులలో ఎంపీటీసీ గాను సర్పంచులకు గాను మరియు కౌన్సిలర్లకు గాను ఒంటరిగా పోటీ చేస్తుంది. అదేవిధంగా పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.త్రిభుల్ ఆర్ రోడ్డు విస్తరణలో భాగంగా నీ వాటా లేకుంటే నీ బంధువుల వాటా లేకుంటే రాజీనామా చేసి ప్రజల వద్దకు వెళ్లి గెలవాలని స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నీ డిమాండ్ చేశారు.మోదీ సుస్థిర పాలనకు స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపికి జనం పట్టం కట్టడానికి రెడీగా ఉన్నారని అన్నారు. అదేవిధంగా స్థానిక సంస్థల విషయంలో హైకోర్టు స్టే విధించడంలో బిజెపిపై దుమ్మెత్తి పోస్తున్న కాంగ్రెస్ శ్రేణులు తీరు మార్చుకోవాలని అన్నారు.ఈ కార్ రేసులో కేటీఆర్ ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయడం లేదు ఎందుకు బెకర్ అయ్యింది అని అన్నారు. రమణ గోని శంకర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ ఒక గూటి పక్షులే కావున వారిని అరెస్టు చేయడం లేదు.పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన మాట్లాడుతూ కవితక్క రెజిగ్నేషన్లెస్ ఎందుకు కాంగ్రెస్ ప్రభుత్వం యాక్సెప్ట చేయడం లేదు అని అన్నారు. స్పీకర్ ఫార్మేట్ లో ఇయ్యలేదా అని అన్నారు.యొక్క కార్యక్రమంలో జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య సీనియర్ నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి మాజీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు లింగోజిగూడెం మాజీ సర్పంచ్ రమణ గోని దీపిక జిల్లా పార్టీ మాజీ కార్యదర్శి ఆలే చిరంజీవి జిల్లా మాజీ కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్ పుర మాజీ అధ్యక్షులు ఉడుగు వెంకటేశం గౌడ్ కడవేరు పాండు మున్సిపల్ మాజీ ప్రధాన కార్యదర్శి కడారి ఐలయ్య యాదవ్ సీనియర్ లీడర్లు చికూరి ప్రభాకర్ తూర్పునూరి నరసింహ చీకూరి వెంకటేశం పర్నే శ్రీనివాస్ రెడ్డి బండారు మహేందర్ రెడ్డి ఎడ్ల మహేశ్వర్ రెడ్డి ఊదరి రంగయ్య ఉష్కాగులా నాగరాజు వరగంటి భాను ప్రకాష్ బడుగు ధనుంజయ మున్సిపల్ ఉపాధ్యక్షులు గుండబోయిన వేణు వంగాల రమాకాంత్ ప్రధాన కార్యదర్శులు తోకల సాయికుమార్ బుడ్డ సురేష్ మున్సిపల్ కార్యవర్గ సభ్యులు బి.రాజశేఖర్ గౌడ్ మలిగే రవి భూత్ అధ్యక్షులు ఇ. దామోదర్ రెడ్డి సిలువేరు సురేష్ కడ్తాలా శ్రీనివాస్ పాశం భరత్ కానుగు శేఖర్ దండం సత్తిరెడ్డి గుండెబోయిన నరేష్ గజం ఆనంద్ చింతకింది సంపత్ మార్గం స్వామి సూర్నీల హరికృష్ణ కార్యకర్తలు అనంతరెడ్డి దుర్గయ్య పి. భాస్కర్ గణేష్ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఎమ్మెల్యే వినోద్ అనుచరుల వేధింపులతోనే మధుకర్ ఆత్మహత్య:

## మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య




ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా శనివారం బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే వినోద్ ముఖ్య అనుచరుల వేధింపుల వలనే వేమనపల్లి మండలం బీజేపీ నాయకుడు మధుకర్ ఆత్మహత్య చేసుకున్నాడని గత నెలలో కూడా ఒక యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు వీరిద్దరి మరణాలకు కారకులైన కాంగ్రెస్ నాయకుడు ఆర్ సంతోష్ మాజీ జెడ్పిటిసి ఆరోపణలు ఉన్నాయి ఎమ్మెల్యే గడ్డం వినోద్ గారి అండదండలతో వేమనపల్లి కన్నెపల్లి నేన్నల్ మండలాల నాయకులు అరాచకాలు చేస్తున్నారు పోలీస్ స్టేషన్లో కన్నా వీరి ఇంటి ముందటనే ఎక్కువగా పంచాయితీ నిర్వహిస్తూ వీరికి నచ్చని వారిపైన వేధింపులకు గురి చేస్తున్నారు అని ఎమ్మెల్యే గడ్డం వినోద్ గతంలో మీరు మంత్రిగా ఉన్నప్పుడు శివరాం అనే వ్యక్తిని పొట్టన పెట్టుకున్నారు' అని మండిపడ్డారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ రాక్షసత్వం నడుస్తోందని, ప్రజలను వేధింపులకు గురి చేస్తున్నారని ఇప్పటికైనా ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్పందించి నేరా ఆరోపణలు ఎదుర్కొంటున్న కాంగ్రెస్ నాయకులను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని ఏట మధుకర్ మరణానికి కారకులైనటువంటి ఆర్ సంతోష్ ఇతరులను అరెస్టు చేయాలని బెల్లంపల్లి మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య డిమాండ్ చేసినారు మృతి చెందిన బిజెపి నాయకుడు ఏట తెలియజేసినారు మధుకర్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు

# పుట్టినరోజు సందర్భంగా కేటీఆర్, హరీష్ రావు కలిసిన దేవేందర్ రెడ్డి





ఉప్పల్/ప్రజా గొంతుక ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్ డివిజన్ చెందిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారకరామారావు బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రివర్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు లను కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగినది. అనంతరం కల్వకుంట్ల తారక రామారావు దేవేందర్ రెడ్డిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది రానున్న రోజుల్లో మరింత గొప్పగా పని చేయాలని అన్నారు .అనంతరం తన్నీరు హరీష్ రావు దేవేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించిన అనంతరం హరీష్ రావు మాట్లాడుతూ హ్యాట్రిక్ కార్పోరేటర్ గా విజయం సాధించాలని దానికోసం ఇప్పటినుండి కష్టపడి పని చేయాలని అన్నారు. వారితో పాటు స్థానిక నాయకులు ఐదో డివిజన్ ప్రధాన కార్యదర్శి వాసుదేవా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.మల్లాపూర్ డివిజన్ వార్డ్ కార్యాలయంలో స్థానిక నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల వారు, వివిధ కుల సంఘాల వారు కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి కి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.తన పుట్టినరోజు సందర్భంగా మల్లాపూర్ లోని శ్రీ నందీశ్వరాలయం ప్రగణంలో మొక్కను నాటిన కార్పొరేటర్, అనంతరం ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రధాన మంత్రి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న చైర్మన్ వైస్ చైర్మన్

చౌటుప్పల్ (ప్రజా గొంతుక న్యూస్) శనివారం రోజున వ్యవసాయ మార్కెట్ కమిటీ చౌటుప్పల్ కార్యాలయం నందు ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి ధాన్య వ్యవసాయ పథకం మరియు పప్పు ధాన్యాల స్వాలంబన మిషన్ ప్రారంభ సందర్భంగా ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్లో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి సభ్యులు బాబు శ్రీకాంత్ చప్పిడి సంజీవరెడ్డి మరియు రైతులు మార్కెట్ కార్యదర్శి రవీందర్ రెడ్డి మరియు మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొనడం జరిగినది.



# పోషణమే ప్రాణాధారంస్త్రీల ఆరోగ్యమే సమాజ బలం!

నర్సప్పగూడ అంగన్వాడి స్కూల్లో పోషణ అభియాన్ కార్యక్రమం ఘనంగా అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మీబాయి షాద్ నగర్.ప్రజా గొంతుక రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం నర్సప్పగూడ అంగన్వాడి స్కూల్లో పోషణ అభియాన్ కార్యక్రమం శనివారం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మీబాయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు మాట్లాడుతూ , "పోషకాహారం మానవ శరీరానికి అవసరమైన మూలపదార్థాలను అందిస్తుంది. ఇది శరీర శక్తిని పెంచి, బరువును నియంత్రించి, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచి, మానసిక ఆరోగ్యాన్నీ మెరుగుపరుస్తుంది" అని వివరించారు.స్త్రీలు సమతుల ఆహారం తీసుకోవడం అత్యవసరమని ఆమె సూచించారు. పండ్లు, కూరగాయలు విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా అందిస్తాయని చెప్పారు. ధాన్యాలు శక్తికి మూలమని, ప్రోటీన్లు కండరాల పెరుగుదలకు ఉపకరిస్తాయని, కాల్షియం ఎముకలకు దృఢత్వాన్ని ఇస్తుందని తెలిపారు. అలాగే నీరు శరీరాన్ని హైడ్రేట్ చేసి టాక్సిన్లను బయటకు పంపుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు శోభారాణి, సౌభాగ్య, ఆశవర్కర్లు లక్ష్మి, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# శబరిమలలో బంగారు తొడుగులు గల్లంతు బాలాజీ ఆగ్రహం,



ప్రజా గొంతుక న్యూస్ / అచ్చంపేట :- ప్రసిద్ధ శబరిమల అయ్యప్ప దేవాలయంలో జరిగిన వరుస సంఘటనలు హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నాయని శబరిమల అయ్యప్ప సేవాసమాజం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మండికారి బాలాజీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవలి కాలంలో దేవాలయ గర్భగుడి ద్వారపాలకులకు తొడిగిన బంగారు తొడుగులు కనపడకపోవడం, అలాగే యోగదండం, ఏకముఖ రుద్రాక్షమాల వంటి విలువైన ఆధ్యాత్మిక వస్తువులు గల్లంతు కావడం, మరికొన్ని ఆభరణాలు ఆలయ రికార్డుల్లో లేకపోవడం ఎంతో బాధాకరమని ఆయన పేర్కొన్నారు.భక్తులు అయ్యప్ప స్వామికి ఎంతో భక్తి ప్రపత్తులతో సమర్పించే మొక్కులను దేవాలయ బోర్డు భద్రపరచాల్సిన బాధ్యత కలిగి ఉందని బాలాజీ అన్నారు. దేవాలయ ఆస్తులను కాపాడడంలో కేరళ కమ్యూనిష్టు ప్రభుత్వం, దేవాలయ బోర్డు ఘోరంగా విఫలమయ్యాయని ఆయన విమర్శించారు."భక్తులు ఎన్నో కష్టాలు పడుతూ శబరిమల చేరి స్వామివారి దర్శనం కోసం వెళ్తుంటే కనీస వసతులు కల్పించలేని ప్రభుత్వం, ఇప్పుడు దేవుడి సొమ్ము కూడా కాపాడలేకపోవడం అత్యంత విచారకరం" అని బాలాజీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల అధ్యక్షుడు కేతేపల్లి వెంకటేష్, అయ్యప్ప స్వామి దేవాలయం అధ్యక్షుడు కపిలవాయి మహేష్ చారిలు మాట్లాడుతూ, హిందువుల మనోభావాలతో ఆడుకోవడం సరికాదని హెచ్చరించారు. గతంలో కూడా కేరళ ప్రభుత్వం భక్తులను ఇబ్బందులకు గురిచేసిన సంఘటనలు ఉన్నాయని పేర్కొన్నారు.గల్లంతైన ఆభరణాలను వెంటనే భద్రంగా తిరిగి అప్పగించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో గురుస్వాములు పిన్నంశెట్టి వెంకటేష్, బీసం ఆంజనేయులు, రాజశేఖర్, వెంకట నారాయణ చారిలు తదితరులు పాల్గొన్నారు.



# దశదినకర్మకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు కాంగ్రెస్ పార్టీ పట్టణ సీనియర్ నాయకులు పారుపల్లి విజయ్ మాతృమూర్తి కీర్తిశేషులు విమలమ్మ దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు.ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు,మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు,ఆత్మ కమిటీ డైరెక్టర్ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ,మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య,గాంధీ పదం మండల అధ్యక్షులు బోడిపుడి గోపీనాథ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కళ్యాణపు పుల్లారావు,పట్టణ కాంగ్రెస్ నాయకులు టీవీ రెడ్డి,మాజీ సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు, తొండల గోపవరం గ్రామ శాఖ అధ్యక్షులు చేబ్రోలు కృష్ణ, చిలుకూరు గ్రామ శాఖ అధ్యక్షులు రావిరాల సత్యనారాయణ,చింతల రాము తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పుత్రికకు కరువైన లక్ష్మి కటాక్షం



దాతల కోసం విద్యార్థిని ఎదురు చూపు తరిగొప్పుల మండలం ప్రజా గొంతుక అక్టోబర్ 11...చదువుల తల్లికి పేదరికం అడ్డొచ్చింది నిరుపేద దళిత కుటుంబంలో పుట్టి సర్కార్, ప్రభుత్వ బడుల్లోనే చదివి ఎంబీబీఎస్ సీటు సాధించింది ఇప్పటివరకు అంతా బాగానే ఉన్నా మెడికల్ కళాశాలలో ఫీజు కట్టడానికి డబ్బులు లేక అయోమయంలో పడింది ఎవరైనా దాతలు తనకు సహకారం అందించాలని వేడుకుంటున్నదిజనగామ జిల్లా తరిగొప్పుల మండలం బొంతగట్టు నాగారం గ్రామానికి చెందిన ఇరుగు మెరినా కష్ట పడి చదువుకొని హైదరాబాద్ పఠాన్ చెరువు మహేశ్వర మెడికల్ కళాశాల లో సీటు సాధించింది మెరినా తండ్రి కనకయ్య స్థానికంగా కూలి నాలి పనులు చేసుకుంటూన్నాడు తల్లి లక్ష్మి అనారోగ్యం తో మరణించింది తండ్రి కనకయ్య వృద్ధుడు అయినప్పటికి చేతనైనా చిన్న చిన్న కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటు కుతురు మెరినా ను చదివిస్తున్నాడుమెరినా పదో తరగతి వరకు ఎంజేపీబీసీ మహాత్మా జ్యోతి రావు పూలె పెంబర్తి గ్రామం లో ఉన్నత పాఠశాలలో పూర్తి చేసి ఇంటర్ మీడియట్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజ్ మడికొండ లో చదువు కొని 967 మార్కులతో ఇంటర్లో ఉత్తీర్ణత సాధించింది నీట్లో మంచి ర్యాంక్ రావడంతో మెడికల్ కౌన్సెలింగ్లో పఠాన్ చెరువు మహేశ్వర వైద్య కళాశాలలో సీటు లభించిందిమెడికల్ కళాశాల ఫీజుకు హాస్టల్ ఫీజు ఇతర ఖర్చులు చాలా డబ్బులు అవసరం ఉన్నది తమది నిరు పేద కుటుంబం, రేకుల రూములోనే తన తండ్రి తో కలిసి నివసిస్తున్నానని అని మెడికల్ కోర్సు పూర్తి చేయడానికి డబ్బులు లేవని ఎవరైనా దాతలు ఆదుకొని తన వైద్య చదువుకు సహకారం అందించాలని మెరినా కోరుతున్నది మెడికల్ కోర్సు పూర్తి అయ్యాక పేదలకు సేవలందించడమే లక్ష్యంగా వైద్య వృత్తిని ఎంచుకున్నట్లు మెరినా చెబుతున్నదిదాతలు ఎవరైనా ముందుకు వచ్చినట్లయితే 9652409042 ఈ నంబర్ లో సంప్రదించాల్సిందిగా కోరారు.

# ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తోనే దేశం అభివృద్ధి



చౌటుప్పల్ (ప్రజా గొంతుక న్యూస్)భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మండల ముఖ్య నేతల సమావేశం చౌటుప్పల్ లోని బిజెపి కార్యాలయంలో అధ్యక్షులు కైరం కొండ అశోక్ అధ్యక్షతనజరిగినది.ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం అభివృద్ధి చెందుతున్న విషయాలపై చర్చించి నీతి,నిజాయితీ పరిపాలనతో స్థానిక ఎన్నికలలో విజయం సాధించాలని నిర్ణయించినది.అదేవిధంగాఅమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కు నోబెల్ అశాంతి బహుమతి ఇచ్చుటకు సమావేశం తీర్మానించినది.ప్రపంచం శాంతియుతంగా ఉన్న సమయంలో అనేక దేశాలకు ఆయుధాలను సరపర చేసి యుద్ధ వాతావరణం తెచ్చినది. అమెరికాయుద్ధాలకు ప్రేరేపించేది అమెరికా అధ్యక్షుడు డోనాల్డే ట్రంప్ పైగా యుద్ధాలను ఆపినట్టు ప్రకటించుకునేది అతనే అనేక రకాలుగా టారీఫ్ లు విధిస్తూ అన్ని దేశాలలో అభివృద్ధిని అస్థిరపరుస్తూ,వ్యాపారాలన్నీ అయోమయానికి గురి చేస్తున్న ట్రంప్ కు అశాంతి నోబెల్ బహుమతి ఇవ్వాలని మండల బిజెపి పార్టీ నిర్ణయించినది.ఈసమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు శగా చంద్రశేఖర్ రెడ్డి దూడల బిక్షం గౌడ్ గుజ్జుల సురేందర్ రెడ్డి కంచర్ల గోవర్ధన్ రెడ్డి పాలకుర్ల జంగయ్య గౌడ్ ఊ డుగు యాదయ్య గౌడ్ చినుకుని మల్లేష్ యాదవ్ వెంకటేశం గౌడ్ యాస అశోక్ రెడ్డి కాయతి రమేష్ గౌడ్ దుర్కా కృష్ణ రాధారపు సత్తయ్య పులిగిల్ల శ్రీనివాస చారి లగోని పాండు గడ్డం నరసింహ దిండు భాస్కర్ గౌడ్ బర్మా నాగరాణి కోదాడ స్వామి గౌడ్ అల్మాస్ పేట గౌతమ్ కానుగు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

# మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు





ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా లక్షట్ పేట్ శనివారం మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు దండేపల్లి లక్షట్ పేట్ . మండలంలోని బి ర్ ఎస్ నాయకులు కార్యకర్తల నడిపెల్లి విజిత్ కుమార్ పాల్గొని సమావేశం నిర్వహించినారు అనంతరం దివాకర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజలకు మాయ మాటలు చెప్పి అడ్డ గోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలలో అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యింది అని అన్నారు. ఓట్ల కోసం వచ్చినప్పుడు ఈ బాకీ కార్డులను వాళ్లకు చూపించి మీకు రావలసిన హామీని ఇవ్వాలని వాళ్లను డిమాండ్ చేయాలని ఆరు గ్యారెంటీలు అబద్ధం అని,వారు విడుదల చేసిన బాకీ నిజం అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలకు మోసం చేసినందుకు గాను ఓటు రూపంతో శిక్షించాలని ఎలక్షన్ లు ఎప్పుడూ వచ్చిన ప్రజలు అందరూ బిఆర్ఎస్ ను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారు అని రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో ఎగిరేది గులాబీ జెండా అని స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరఫున బలపరిచిన అభ్యర్థి గెలుస్తారని ప్రజలందరూ బిఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారుఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు, పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం12అక్టోబర్2025

# 42బీసీ రిజర్వేషన్ అమలకై హైకోర్టు స్టేపైఅర్ధనగ్నప్రదర్శన



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల్ పట్టణంలో శనివారం జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో 42% రిజర్వేషన్లను హైకోర్టు స్టే విధించడానికి నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహం దగ్గర అర్ధనగ్న ప్రదర్శన చేసినారు అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి బీసీలకు అనేక హామీలు ఇచ్చి విస్మరించింది అందులో భాగంగా 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహిస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ తీరా హైకోర్టుకు వెళ్లి అబస్వాలైన సందర్భం బీసీలను మభ్యపెట్టి మాయ చేసి అధికారంలోకి రావడానికి మాత్రమే అని భావిస్తున్నాం కాంగ్రెస్కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే గవర్నర్ పై ఒత్తిడి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి ఢిల్లీకి 50 సార్లు వెళ్లినప్పటికీ ఏ ఒకసారి కూడా బీసీ అంశాన్ని ప్రధానీ దృష్టికి కావచ్చు కేంద్ర మంత్రులు దృష్టికి కావచ్చు తీసుకువెళ్లిన సందర్భం లేదు అలాగే రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీలతో అఖిలపక్షంగా తీసుకెళ్లి ప్రధాని మోడీపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాం బీసీ పక్షపాతి అని చెప్పుకుంటున్న బిజెపి ఈ రాష్ట్రంలో ఉన్న ఎనిమిది మంది ఎంపీలు ఏనాడు బీసీలకు రిజర్వేషన్లపై పార్లమెంటులో లేవనెత్తిన సందర్భం లేదు అంటే బిజెపి కూడా బీసీల వ్యతిరేక పార్టీనే కానీ మేము రిజర్వేషన్లకు మద్దతు అని చెప్పుకుంటున్న ఎమ్మెల్యేలు ఏనాడు రిజర్వేషన్లపై ఈ రెండు పార్టీలు అలాగే టిఆర్ఎస్ పార్టీ కూడా 42% రిజర్వేషన్లపై ఆందోళనలు చేయలేదు కానీ చేయవలసిన బాధ్యత ఈ పార్టీలపై ఉన్నది బీసీల సంఘాలుగా ఎమ్మెల్యేల ఇండ్ల ముట్టడి అలాగే రానున్న రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వచ్చేటువంటి ఉద్యమాలు చేసి 42% రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా రాబోయే రోజుల్లో మా ఉద్యమాలు ఉంటాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరిస్తున్నాం పేర్కొన్నారుఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, గజ్జెల్లి వెంకటయ్య, వేముల అశోక్, చెలిమెల అంజయ్య, రాగి రాజేష్ ,నిన్నెలా నర్సయ్యా ,చంద్రగిరి చంద్రమౌళి, కంపరి వేణుగోపాల్,కీర్తి బిక్షపతి, అంకం సతీష్ ,జంబో శ్రీనివాస్, వడ్డే రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామానికి సేవచేస్తా..

యువతకు రాజకీయ రంగంలో అవకాశం కల్పించాలి.యువకులు చట్టసభల్లోకి వచ్చి అవినీతి రాజకీయాలకు అంతం పలకాలి. అన్ని రాజకీయ పార్టీలు యువతకే మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలి.బూర కొండ సత్తయ్య ముదిరాజ్.



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య ): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం నాయకులు బూరకొండ సత్తయ్య రాజకీయరంగంలో అడుగులు వేయడానికి గ్రామం తరపున ముందుకు రావడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు యువతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కుల్కచర్ల గ్రామ ప్రజలు ఒక్క అవకాశం ఇస్తే పుట్టిన గడ్డకు మేలు చేసి,గ్రామాన్ని అభివృద్ధి పరచడానికి సర్పంచి అభ్యర్థిగా ఒక్క అవకాశం ఇవ్వాలని కోరినారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని నేటి యువత సద్వినియోగపరుచుకొని రాజకీయ రంగంలోకి రావాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో జరుగుతున్న అవినీతి రాజకీయాలకు అంతం పలకలి అంటే ప్రతి ఒక్క పార్టీ యువతకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు.గ్రామ ప్రజలు ఒకసారి సర్పంచ్ అభ్యర్థిగా నాకు అవకాశం ఇస్తే ఈ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడానికి ముందుకు వస్తానని అన్నారు.భారతదేశాన్ని సరిహద్దుల్లో కాపాడడానికి 17 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల యువకులు సైనిక దళంలో పాల్గొని దేశానికి రక్షణ కల్పిస్తున్నారు. అలాంటప్పుడు నేటి యువతకు రాజకీయ రంగంలో ఒక అవకాశం కల్పిస్తే గ్రామాలు అన్నీ అభివృద్ధి పథంలో నడిపించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.కాబట్టి ప్రతి రాజకీయ పార్టీలు నేటి యువతకు అవకాశం ఇవ్వాలి.నేను పుట్టిన గడ్డకు నా గ్రామ ప్రజలకు సేవ చేసే అదృష్టాన్ని గ్రామ ప్రజలు నాకు కల్పించి ఒక్కసారి ఆశీర్వదించి నన్ను సర్పంచ్ అభ్యర్థిగా ఒక అవకాశం ఇస్తే వారికి జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా కేటీఆర్, హరీష్ రావు కలిసిన దేవేందర్ రెడ్డి



ఉప్పల్/ప్రజా గొంతుక ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్ డివిజన్ చెందిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారకరామారావు బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రివర్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు లను కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగినది. అనంతరం కల్వకుంట్ల తారక రామారావు దేవేందర్ రెడ్డిని శాలువాతో సత్కరించి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేయడం జరిగినది రానున్న రోజుల్లో మరింత గొప్పగా పని చేయాలని అన్నారు .అనంతరం తన్నీరు హరీష్ రావు దేవేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించిన అనంతరం హరీష్ రావు మాట్లాడుతూ హ్యాట్రిక్ కార్పొరేటర్ గా విజయం సాధించాలని దానికోసం ఇప్పటినుండి కష్టపడి పని చేయాలని అన్నారు. వారితో పాటు స్థానిక నాయకులు ఐదో డివిజన్ ప్రధాన కార్యదర్శి వాసుదేవా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.మల్లాపూర్ డివిజన్ వార్డ్ కార్యాలయంలో స్థానిక నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల వారు, వివిధ కుల సంఘాల వారు కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి కి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.తన పుట్టినరోజు సందర్భంగా మల్లాపూర్ లోని శ్రీ నందీశ్వరాలయం ప్రగణంలో మొక్కను నాటిన కార్పొరేటర్, అనంతరం ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఫలించిన ఎమ్మెల్యే కూనంనేని కృషి

ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 11/ కొత్తగూడెం : నియోజకవర్గ కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో గతపాలకుల నిర్లక్ష్యానికి గురైన ప్రధాన రహదారులను పునర్నిర్మించాలని, మరమత్తులు చేయాలని స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు చేసిన కృషి ఎట్టకేలకు ఫలించింది. సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంతో పలుమార్లు సమావేశమై రహదారుల సమస్యను వివరించడంతో పునర్నిర్మించాలని, మరమత్తులు చేపట్టేందుకు సింగరేణి యాజమాన్యం సుముఖత వ్యక్తం చేసింది. ఈ మేరకు శనివారం పోస్టాఫీసు–రోడ్డు, సింగరేణి హాస్పిటల్ రోడ్డు, బస్టాండు–త్రిమాత టెంపుల్ రోడ్లను సింగరేణి, మున్సిపల్, విద్యుత్, భగీరథ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే కూనంనేని పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పోస్టాఫీసు సెంటర్ నుంచి హేమచంద్రాపురం వరకు, సింగరేణి ప్రధాన కార్యాలయం నుంచి సింగరేణి ప్రధాన ఆస్పత్రి, అదేవిధంగా సింగరేణి మెయిన్ స్టోర్స్ వరకు మూడు రోడ్లను యుద్ధ ప్రాతిపదికనే పునర్నిర్మాణ పనులు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఈ మూడు రోడ్ల నిర్మాణంకోసం సంస్థ ద్వారా రూ.2.80కోట్లు మంజూరయ్యాయని, పనులను కొద్దిరోజుల్లోనే పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని కూనంనేని తెలిపారు. రెండో దఫాగా బస్టాండు సెంటరు నుంచి త్రిమాత టెంపుల్ వరకు రోడ్డు పునర్నిర్మాణం, రోడ్డు వెడల్పు, బస్టాండు గేట్ సెంటర్లలో హైమాస్ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. సంస్థ ద్వారా నిధులు రాబట్టేందుకు నాలుగు నెలలుగా కృషి జరుగుతోందని, యాజమాన్యంపై వత్తిడి తెచ్చిన ఫలితంగా నిధులు మంజూరయ్యాయని తెలిపారు. రోడ్ల పరిశీలనలో కూనంనేని వెంట జిల్లా కార్యదర్శి ఎస్ కె నగర కమిషనర్ సుజాత, సింగరేణి, ట్రాన్స్కో, మిషన్ భగీరథ అధికారులు సూర్యనారాయణ, రాజేంద్రప్రసాద్, సాంబశివరావు, రంగస్వామి, సాయి, ఏఐటీయూసీ, సిపిఐ నాయకులు వంగ వెంకట్, రత్నకుమారి, ధర్మరాజు, ముడెత్తుల శ్రీనివాస్, నిర్మల, భాగ్యలక్ష్మి, అమీర్ తదితరులు ఉన్నారు.

# అమ్మవారి దయ సింగరేణి కార్మికులకు శ్రీ రామ రక్ష!



కొత్తగూడెం ఏరియాలో ఘనంగా మహా అన్నదానం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 11/ కొత్తగూడెం దసరా ఉత్సవాల సందర్భంగా కొత్తగూడెం ఏరియాలోని సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయంలో మహా అన్నదానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆధ్వర్యంలో జరిగింది.ఈ మహా అన్నదాన కార్యక్రమానికి సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ మరియు డైరెక్టర్ (ప్లానింగ్ %ు% ప్రాజెక్ట్స్) కే. వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు ముందుగా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మహా అన్నదానంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ, కొత్తగూడెం ఏరియా మత సామరస్యానికి ప్రతీక అని కొనియాడారు. ఇక్కడ ప్రజలు ఒకరినొకరు గౌరవించుకుంటూ, అన్ని మతాల పండుగలను కలిసి జరుపుకోవడం గొప్ప సంప్రదాయమన్నారు. దేవీ నవరాత్రులు ముగిసిన సందర్భంగా ప్రతీ గని / డిపార్ట్‌మెంట్‌లలో సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేసి, అందరినీ ఆహ్వానించి "మనమంతా ఒక్కటే" అనే ఐక్యతను చాటడమే ఈ మహా అన్నదానం ముఖ్య ఉద్దేశ్యమని వారు స్పష్టం చేశారు.అనంతరం, జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు గారు మరియు ఇతర విభాగాల అధిపతులు, అధికారులతో పాటు కార్మికులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో జీఎం తో పాటు పలువురు ప్రముఖులు, అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు మరియు కొత్తగూడెం పరిసర ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో భక్తుల పూజలు

– జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11( ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోఆదిశిల క్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో దేవాలయ సిబ్బంది భక్తులకు అందుబాటులో ఉండి సేవలందించారు. అనంతరం దేవాలయానికి వచ్చిన భక్తులకు దేవాలయం తరపున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. భాగవత సప్తాహంగద్వాల మండలం పరుమాల గ్రామానికి చెందిన సురేంద్ర చారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు భాగవత సప్తాహ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రముఖ ప్రవచనకర్త రాయచూరు బజ్జి జయతీర్థ చారి ఆధ్వర్యంలో ఉదయం, సాయంత్రం భాగవత, పురాణ ప్రవచ నాలను భక్తులకు వినిపిస్తున్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికంగా ముందుకు వెళ్లాలని దైవభక్తి పెద్దలయెడ గౌరవం ఉన్నప్పుడే వారి జీవనం సార్థకం అవుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేషదాస వంశీయులు ధీరేంద్ర దాస్ మధుసూదనాచారి రమేష్ రవి పట్వారి అరవిందరావు చంద్రశేఖర రావు బాబురావు వెంకోబారావు కైలాసరావు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# యువతి అదృశ్యం



మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోగల విజయపురి కాలనీలో బాపురెడ్డి కుటుంబంతో కలిసి కొంతకాలంగానివసిస్తున్నారు. బాపురెడ్డి పెద్ద కుమార్తె 21సంవత్సరాల వయస్సు కావ్య గత రెండు నెలల నుండి మల్లాపూర్ లోని ఒక కంపెనీలో పనిచేస్తున్నారు. రోజు వారిలాగా డ్యూటీ కి గురువారం రోజు ఎనిమిది గంటలకు డ్యూటీ కి వెళు న్నానుఅని చెప్పి వెళ్ళింది .తీరా ఆరా తీస్తే కావ్య ఇంటికి రోజు వచ్చే సమయానికి రాపోయేసరికి బాపూ రెడ్డి మేడిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. కేసు నమోదు చేసుకొని విచారణ ప్రారంభించడం జరిగింది. పై ఫోటోలో కనిపిస్తున్న యువతి మీకు ఎక్కడైనా కనిపించిన చూసిన యువతి మేడిపల్లి పోలీస్ వారికి సమాచారం ఇవ్వగలరు.



# మాజీ ఎంపీపి వై.రాజారెడ్డి కుమారుడు వై.ఉదయ్ కుమార్ రెడ్డి వెడ్స్ సాహితి రెడ్డి వివాహం

–హాజరైన మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్,సీనియర్ జర్నలిస్ట్. –జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11 ( ప్రజా గొంతుక): గద్వాల జిల్లా కేంద్రంలో కెఎస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మల్దకల్ మండలం మాజీ ఎంపీపి బిజ్వారం వై. రాజారెడ్డి శ్యామల దంపతుల రెండవ కుమారుడు వై.ఉదయ్ కుమార్ రెడ్డి వెడ్స్ సాహితి రెడ్డి గార్ల వివాహ మహోత్సవానికి మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ నాగర్ దొడ్డి సవారన్న,మల్దకల్ మండలం సీనియర్ జర్నలిస్టువీరయ్య,హెచ్.శ్రీనివాసులు,నాగర్ దొడ్డి సోమ శేఖ రెడ్డి రాధకృష్ణ,జార్జి,తిమ్మోజీ,బండారి ఆనంద రావు తదితర ఆత్మీయులు కలిసి నూతన దంపతులపై అక్షింతలు వేసి,వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.నూతన దంపతుల దాంపత్య జీవితంలో భగవంతుడు చల్లగా ప్రసాదించాలని మనసారా కోరుకున్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న ముఠా అరెస్ట్





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట సుమారు ఒక కోటి పదకొండు లక్షల రూపాయల విలువ గల 222 కిలోల ప్రభుత్వ నిషేదిత గంజాయిని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ మరియు అశ్వారావుపేట పోలీసులు అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సి.ఎల్.టి పేపర్ బోర్డు సమీపం లోని జంగారెడ్డి గూడెం రోడ్ నందు విశ్వసనీయ సమాచారం మేరకు కొత్తగూడెం టాస్క్ ఫోర్స్ పోలీసులు మరియు అశ్వారావుపేట పోలీసులు వాహన తనిఖిలు చేపట్టగా,అనుమానాస్పదంగా జంగారెడ్డిగూడెం వైపు నుండి అశ్వారావుపేట వైపు నకు పారిపోతున్న స్విఫ్ట్ డిజైర్ ను వెంబడించి కొద్ది దూరంలో ఆపి విచారించగా హైదరాబాద్ కు చెందిన ఏ వన్.ఊంగరాల సరిన్ కుమార్.రవాణా దారుడు,ఎ.టు.బెల్లంపల్లికి చెందిన బాబర్ ఖాన్ రవాణా దారుడు గా గుర్తించి వారి కార్ లో ఉన్న 222 కిలోల బరువు గల 111 ప్యాక్కెట్ల నిషేదిత గంజాయిని స్వాదిన%శీ% చేసుకోవడమైనది. %ఖ%3.విశాఖపట్నం నకు చెందిన పంగి శ్రీను అమ్మకం దారుడు వద్ద 4 లక్షల రూపాయలకు కొనుగోలు చేసి,ఏ సిక్స్.మహారాష్ట్ర రాష్ట్రం నాగపూర్ కు చెందిన ఇంతియాజ్ కొనుగోలుదారుడు కు ఎక్కువ మొత్తానికి అమ్మడానికి వెళ్తుండగా పోలీస్ వారు పట్టుకోవడమైనది. స్థానిక సంస్థల ఎన్నికల నేపద్యంలో వాహనాల తనిఖీలు ఎక్కువగా ఉన్నాయని భావించి ఏ వన్-సరిన్ కుమార్ స్నేహితులైన ఏ ఫోర్ హైదరాబాద్ కు చెందిన ఎండి. ఫీరోజ్ హైదరాబాద్ కు చెందిన సంతోష్ లు ఇట్టి గంజాయి వాహనానికి ఇన్నోవా ను పైలట్ వాహనంగా గా కూడా పెట్టుకున్నారు.వాహనాన్ని చాకచక్యంగా పట్టుకున్న అశ్వారావుపేట పోలీసు అధికారులు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.పట్టుబడిన నిందితులపై ఆశ్వారావుపేట పోలీస్ స్టేషన్లో ఫీడియాక్ట్ క్రింద సీఐ నాగరాజు రెడ్డి కేసు నమోదు చేయడం జరిగింది.గంజాయిని తరలించడానికి ఉపయోగించిన వాహనం మారుతి స్విఫ్ట్ డిజైర్ కారు నెం ఏపీ09 బివి 5868,మరియు నిందితులు ఉపయోగించిన సెల్ ఫోన్లు/నగదు: రెండు సెల్ ఫోన్ లు, జియో రూటర్.4000 రూపాయల నగదును కూడా స్వాదీనం చేసుకోవడం జరిగింది.ఇద్దరు నిందితులు అరెస్ట్ చేయడమైనది,మరో నలుగురు పరారీలో వున్నారు.అరెస్ట్ అయినవారిలో ఏ వన్ పై గతములో రెండు ఎన్ డి పి ఎస్ కేసులు కూడా కలవు.పట్టుబడిన నిందితుల వివరములు హైదరాబాద్ కు చెందిన ఊంగరాల సరిన్ కుమార్. రవాణా దారుడు బెల్లంపల్లి కి చెందిన బాబర్ ఖాన్ రవాణా దారుడుపరారీలో ఉన్న నిందితుల వివరములు విశాఖపట్నం నకు చెందిన పంగి శ్రీను అమ్మకందారుడు.హైదరాబాద్ కు చెందిన ఎండి ఫీరోజ్. హైదరాబాద్ కు చెందిన సంతోష్.మహారాస్ట్రా నాగపూర్ కు చెందిన ఇంతియాజ్. కొనుగోలుదారుడు.వాహన తనిఖీలలో పాల్గొన్న అధికారులు.టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమాకాంత్,ఎస్సైలు ప్రవీణ్,రామారావు.అశ్వారావుపేట ఎస్సై రామ్మూర్తి. సిబ్బంది పాల్గొన్నారు.



# మహా..ప్రభో దివ్యాంగులకు ఎప్పుడు ఉచిత ప్రయాణం.

- ఎన్నికల ముందు వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.- ఇంతవరకు దివ్యాంగులకు ఉచిత ప్రయాణం పూసే లేదు.- జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8 ( ప్రజా గొంతుక ): జోగులాంబ గద్వాల జిల్లా లో దివ్యాంగుల సంఘాలు పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించిన ఉచిత బస్సు ప్రయాణం చేయడం లేదని దివ్యాంగుల సంఘాలు ఆరోపిస్తున్నారు. మహిళలకు మాత్రం ఉచిత ప్రయాణం కల్పించి దివ్యాంగులకు ఇవ్వక పోవడం కారణం ఏంటో చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి ని దివ్యాంగుల సంఘాలు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ చెప్పిన వాగ్దానాలు దివ్యాంగులకు నెరవేర్చపోతే.. ఇప్పుడు ఎన్నికల్లో సమాధానం చెప్తామని.. దివ్యాంగుల సంఘాలు ఉంటున్నాయి. కాంగ్రెస్ గుర్తు పెట్టుకోవాల్సింది ఒకటి దివ్యాంగులు అనేవారు ఆత్మవిశ్వాసంతో ఉంటారు అని ఎప్పటికీ.. ప్రతి ప్రభుత్వాలు గుర్తుపెట్టుకోవాల్సిన అంశం ఎంతైనా ఉంది అన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేని పాలక పార్టీలు


## ఎంసిపిఐ(యు) జిల్లాకార్యదర్శి జబ్బర్ నాయక్

ఉప్పల్ /ప్రజా గొంతుక ప్రతినిధి హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వం హడావిడిగా బీసీల జనాభా కనుగుణంగా రిజర్వేషన్లు కల్పించడంలో పాలక పార్టీలకు చిత్తశుద్ధి లేదని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం అని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి జబ్బర్ నాయక్ ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగంలోని షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. జబ్బర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 56% బీసీలు ఉంటే 42% రిజర్వేషన్లు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హడావుడిగా జీవో 9 తీసుకువచ్చి పూర్తి చట్టబద్ధ లేకుండా స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చి న్యాయస్థానంలో నిలబడకుండా చేసిందని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అగ్రవర్ణాలకు ఇచ్చిన ప్రాధాన్యత ఉత్పత్తిలో కీలక భూమిక పోషించే బీసీలకు ఇవ్వకపోవడం అన్యాయమని అన్నారు. బీసీ రిజర్వేషన్లను రాజకీయ లబ్ధి కోసమే ఉపయోగించుకుంటున్నారు తప్ప చిత్తశుద్ధితో పనిచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రవర్ణాలు అగ్రకులాలు చట్టసభలను శాసిస్తూ బీసీ ,ఎస్సీ ,ఎస్టీ మైనార్టీ సామాజిక తరగతులను అణిచివేస్తున్నారని వారికి అండగా పాలక పార్టీలు పనిచేస్తున్నాయని ఈ క్రమంలో బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని ఆ కుట్రలో భాగంగానే స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు అంటూ కపట ప్రేమ ప్రదర్శిస్తున్నారని ఇలాంటి బీసీల జనాభా కనుగుణంగా రిజర్వేషన్ల సాధనకై రాజకీయాల కతీతంగా ఉద్యమించడమే ఏకైక శరణ్యమని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి ఉంటే తక్షణమే రాజ్యాంగంలోని షెడ్యూల్ తొమ్మిదిలో బీసీ రిజర్వేషన్లను చేర్చి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో నరసింహులు సదానందం బాల్ సింగ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమం

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని12, 13వ డివిజన్ నందు0..5 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించబడుతుంది.పోలియో చుక్కలు నిర్వహించే స్థలాలు1) అంగన్వాడీ దేవందర్ నగర్ ఓపెన్ జిమ్ సమీపంలో,2) బస్తీ దవకానా అంబేద్కర్ నగర్ (బస్టాప్ దగ్గర) వేయడం జరుగుతున్నది. సమయం: ఉదయం 8:00 నుండి సాయంత్రం 6:00 వరకుతల్లిదండ్రులు తమ పిల్లలను సమీపంలోని కేంద్రానికి తీసుకువచ్చి సకాలంలో టీకాలు వేయించాలని అభ్యర్థించారు. పోలియో రహిత సమాజం కోసం మనమందరం దోహదపడదాం.








# ఆదిత్య నగర్ కాలనీ నూతన కమిటీకి అభినందనలు తెలియజేసిన బిజెపి నాయకులు గాలి సంపత్ యాదవ్

మేడ్చల్ ప్రజా గొంతుక ప్రతినిధి మేడ్చల్ నియోజకవర్గం లోని దమ్మెగూడ మున్సిపల్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీ వాసులు నూతనంగా కాలనీ అసోసియేషన్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ యొక్క నూతన కమిటీ అధ్యక్షులు 'శ్రీ"ఎలుకల కరుణాకర్ ని మేడ్చల్ జిల్లా బిజెపి సీనియర్ నాయకులు గాలి సంపత్ యాదవ్ శాలువాతో సత్కరించి నూతన కమిటీ సభ్యులందరికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం గాలి సంపత్ యాదవ్ మాట్లాడుతూ కాలనీ నూతన అధ్యక్షులు కరుణాకర్ ఆధ్వర్యంలో అభివృద్ధికి కొరకు కష్టపడి పని చేయాలని పార్టీలకతీతంగా కాలని అభివృద్ధి కోసం పాటుపడాలని నా వంతు సహకారంగా ఖచ్చితంగా అభివృద్ధికి పాటుపడతానని అన్నారు ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపాలిటీ బిజెపి కార్యదర్శి కాట్రగడ్డ నవ్య, బిజెపి నాయకులు నందకుమార్, కమిటీ ప్రధాన కార్యదర్శి గురప్ప, కాలనీ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొనడం జరిగింది.



# శ్రీ స్వయంభుశ్రీకృష్ణస్వామిదేవస్థానం నందు అన్నదాన కార్యక్రమం.

- దాత :పోతుల రామకృష్ణ.- జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11 ( ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ మండలం సద్దలోనిపల్లి గ్రామ%శీ%లో శ్రీ స్వయంభు శ్రీకృష్ణ స్వామి దేవస్థానం నందు ప్రతి శనివారం అమావాస్య రోజున దాతల నుండి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని భావించి సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు అసౌకర్యం కలగకుండా దేవాలయ ఈవో పురేందర్ ఆధ్వ ర్యంలో దాతల నుండి ఇచ్చిన అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. సద్దలోనిపల్లి గ్రామ వాసి నేడు అన్నదాత: పోతుల రామకృష్ణ తండ్రి పోతుల నరసన్న స్వామివారికి ఇచ్చిన మొక్కు చెల్లించుకున్నారు. ఈ కార్యక్ర మంలో అర్చకులు కృష్ణయ్య పాండురంగ స్వామి అన్నదాన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# యువనేత ఔదార్యం అందరికి ఆదర్శం

- బొంగునూరి కిషోర్ రెడ్డి కుత్బుల్లాపూర్ అక్టోబర్ 11 ( ప్రజా గొంతుక )ఖుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని చర్చి గాగిల్లాపూర్ లో నివసిస్తున్న మైనారిటీ యువతికి ఇటీవల మెదడులో రక్తం గడ్డకట్టే (బ్లడ్ క్లాట్) సమస్య తలెత్తింది. కుటుంబ ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండటంతో వైద్యం అందించడం కష్టంగా మారింది.ఈ విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి తక్షణమే స్పందించారు. బాధిత యువతికి సిఎంఆర్ఎఫ్ ( ఎల్.ఓ.సి ) ద్వారా అవసరమైన వైద్య చికిత్స అందేలా చర్యలు తీసుకున్నారు. చికిత్స విజయవంతంగా పూర్తి అయి యువతి ప్రస్తుతం ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అవడంతో కిషోర్ రెడ్డి స్వయంగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఆమె కుటుంబానికి ధైర్యం చెప్పడంతో పాటు స్వతహాగ చేతి ఖర్చుల నిమిత్తం మరొక 10,000 రూపాయలు ఆర్థిక సహాయం కూడా అందించారు. ప్రజల బాధలో భాగస్వాములవుతున్న ఆయన ఉదారతకు సేవాభావం అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నవీన్ రెడ్డి, ఉమ్మడి ఖుత్బుల్లాపూర్ మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు, దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ , శ్రీశైలం ముదిరాజ్, దొంతి మహేష్ ముదిరాజ్, క్రిష్ణ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం12అక్టోబర్2025

# రామకృష్ణాపూర్ లో ఓటు చోరీ సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వివేక్ వెంకటస్వామి





ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలో శనివారం కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి ఓటుకు చోరీ సంతకాల సేకరణలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులతో కలిసి పాల్గొని మాట్లాడుతూ బిజెపి అవలంబిస్తున్న ఓటు చోరీకార్యాలయంలో అంశాన్ని ప్రతి ఒక్కరికి తెలియజేసేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు వివరించాలని భారత దేశంలో చాలా రాష్ట్రాలలో ఓట్లు గల్లంతయాయ్యని రాహుల్ గాంధీ పర్యవేక్షణలో ఓటు చోరిని బహిర్గత పరిచి, బిజెపి ప్రభుత్వం ఏ విధంగా అధికారంలోకి వచ్చిందో బెంగళూరులోని మహాదేవపురం నియోజకవర్గం లో జరిగిన ఓట్ల గల్లంతు ద్వారా నిరూపించారని, బీహార్ లో కూడా సార్ తీసుకువచ్చి చాలామంది ఓటర్లను తీసేసి రాబోయే ఎలక్షన్స్ లో ఓటు చోరి చేయడానికి ముందుగానే ప్లానింగ్ చేసారని, దేశ ప్రజలకు రాహుల్ గాంధీ పిలుపుమేరకు ఓటు చోరీ సంతకాల సేకరణ కార్యక్రమం ఆర్ కె పి లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్థానిక వార్డ్ ప్రజల సమస్యల గురించి మంత్రి దృష్టికి తీసుకెళ్లగా అధికారులకు చెప్పి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, టి పి సి సి మాజీ ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య,జిల్లా అధికార ప్రతినిధి వోడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ జంగం కల, వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాండ్ల సమ్మయ్య, అబ్దుల్ అజీజ్,మహంకాళి శ్రీనివాస్, మెట్ట సుధాకర్, పుల్లూరి కళ్యాణ్, గోపు రాజం, మహిళ నాయకురాళ్ళు దీప,శారదా,పుష్ప, సునీత, రాజేశ్వరి మరియు వార్డ్ ఇంచార్జిలు,మహిళలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ బాలికల దినోత్సవ శుభాకాంక్షలు.



తెలిపిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 11: మెదక్ జిల్లా.శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అంతర్జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా బాలికలకు అందరికీ పేరుపేరునా అంతర్జాతీయ బాలికల దినోత్సవ శుభాకాంక్షలు అని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టే ప్రతి ఆడబిడ్డ సగర్వంగా వివక్షకు అసమానతలకు తావు లేని ప్రేమ ఆప్యాయతలతో కూడిన స్వేచ్ఛాయుత సమాజంలోకి అడుగుపెట్టి ఆకాశాన్ని అందుకునేలా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు.

# భీమరిపల్లిలో మెడికవర్ వారి ఉచిత వైద్య శిబిరం



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం భీమరిపల్లి గ్రామంలో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలను అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 150 మందికి ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ లోకేష్ వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈసీజీ వంటి పరీక్షలు చేసి రోగనిర్ధారణ చేశారు.శిబిరాన్ని సందర్శించిన మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ ఉచిత శిబిరాలను తరచుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. భీమరిపల్లి గ్రామ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ సేవలను సులభంగా అందించేందుకు మెడికవర్ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ పండుగలు, సెలవులు సంబంధం లేకుండా ఆసుపత్రిలో 24 గంటలు సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు. గ్రామ ప్రజలు ఈ సేవకు సంతోషం వ్యక్తం చేస్తూ మెడికవర్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని పరామర్శించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్.



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 11 అక్టోబర్ 2025.ఇటీవల నర్సంపేట ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవరెడ్డి గారి తల్లీ గారు శ్రీమతి దొంతి కాంతమ్మ గారు అనారోగ్యంతో మరణించగా నేడు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన భారీ నీటి పారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు శ్రీ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి శ్రీమతి సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్.ఈ కార్యక్రమంలో డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచందర్ నాయక్ , భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు , వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజ్ , భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ , వరంగల్ కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి , రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ శ్రీ జంగా రాఘవరెడ్డి , సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# యాదవుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తాం

జగిత్యాల జిల్లా అక్టోబర్ 11 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లాలో యాదవుల ఐక్యతకు, యాదవుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని యాదవ సంఘం జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారుగొల్లపల్లి మండలం నందిపల్లె గ్రామంలో యాదవ సంఘ సభ్యుల సమావేశాన్ని యాదవ సంఘ భవనం ఆవరణలో నిర్వహించారుఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పన్నాల హరీష్ దోరగాండ్ల జగన్ జుర్రు శ్రీనివాస్ మోతుకు మహేష్ గడ్డం తిరుపతి లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని సభ్యత్వ నమోదుతో సంఘ బలోపేతం, సమస్యల పరిష్కారం,న్యాయంగా యాదవులకు దక్కాల్సిన హక్కుల సాధన తదితర విషయాలు చర్చించారుఅనంతరం నందిపల్లె యాదవ సంఘ సభ్యులు మొత్తం 54 మంది సభ్యత్వం తీసుకోగ వారికి జిల్లా ఇంచార్జిలతో కలిసి సభ్యత్వ రసీదులందించిన జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ఈ కార్యక్రమంలోనందిపల్లె యాదవ సంఘ పెద్ద మనుషులు,సభ్యులు అత్తిని మల్లయ్య, ఎక్కల్ దేవి లక్ష్మన్, ఎక్కల్ దేవి భూమేష్, ఏసాల రాజేందర్, ఎక్కలదేవి గంగామల్లు ఎక్కల్ దేవి వెంకటేష్ కారు సుజాత తదితరులు పాల్గొన్నారు..

# తాటి చెట్టు జారి మరణించిన గీత కార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



కల్లు గీత కార్మిక సంఘం భువనగిరి జిల్లా చౌటుప్పల్ (ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మండలం పీపల్ పహాడ్ గ్రామానికి చెందిన పూలనగారి వెంకటేష్ తండ్రి పెంటయ్య గీతకార్మిక నిరుపేద కుటుంబానికి చెందిన వృత్తిలో భాగంగా శనివారం రోజున ఉదయం తాటి చెట్టు ఎక్కి దిగే సమయంలో తాటి జారీ అక్కడికక్కడే మరణించడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు.అతనికి బార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.వారి కుటుంబం నిరుపేద కుటుంబం కావడం వల్ల అతని మరణంతో దిక్కులేని వారైనారని వారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం పది లక్షల రూపాయల ఎక్స్ గ్రేసియా ఇప్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కల్లు గీత కార్మీక సంఘం అధ్యక్షులు రాగిరి కిష్టయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వారు మాట్లాడుతూ గీత కార్మీకులకు సెప్తి కిట్స్ ఇచ్చి అవగాహన కల్పించదంలో వైపల్యం చెందడం వల్ల అక్కడక్కడ గీత కార్మీకుల మరణాలు సంభావిస్తున్నాయని అన్నారు.వెంటనే గీత కార్మికులకు సేఫ్టి కిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంఘం నాయకులు ఉష్కాగుల శ్రీనివాస్,బత్తుల లక్ష్మయ్య,అంతటి అశోక్,మారగోని అశోక్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




# నిరుపేదలకు అండగా నిలుస్తున్న పి. ఏం. కే ఫౌండేషన్

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పి. ఏం. కే ఫౌండేషన్ ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట ప్రతినిధి/ రాజు జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన కొత్తగట్టు రాజయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి 10 గంటలకు మృతి చెందాడు విషయం తెలుసుకున్న పీఎంకే ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు ఫౌండేషన్ నిర్వాహకుల ద్వారా శనివారం అందించారు

# 2024 డీఎస్సీ టీచర్ల "వార్షికోత్సవ సంబురాలు.










వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 11 అక్టోబర్ 2025. చెన్నారావుపేట మండలం: డీఎస్సీ 2024 లో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా నియామకమైన చెన్నారావుపేట మండలంలోని వివిధ పాఠశాలల్లో విద్యాబోధన చేస్తూ,ఏడాది సర్వీస్ పూర్తి చేసుకున్న సందర్భంగా, స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో,మండల విద్యాశాధికారిని బైరి. సరళ ఆధ్వర్యంలో, చెన్నారావుపేట మండల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు.పాపమ్మ, పాపయ్యపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు.ప్రభాకర్ రావు ల సమక్షంలో.ఘనంగా కేక్ కట్ చేసి,స్వీట్లు పంచుతూ సంబురాలు చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మండల విధాశాధికారిని.బైరి.సరళ మాట్లాడుతూ.నూతన ఉపాధ్యాయులు గత సంవత్సర కాలం నుండి విద్యాబోధనలో సీనియర్ ఉపాధ్యాయులతో కలిసి విద్యాప్రమాణాలు కాపాడుతూ, చురుకైన పాత్ర వహించి, ఎంతో ఉత్సాహంగా పని చేస్తున్నందుకు అందరినీ అభినందించడం జరిగింది, ఇలాగే మీ సర్వీస్ చివరి వరకు ఇదే అంకిత భావంతో పని చేసి,విద్యార్థులను తీర్చి దిదిద్దుతూ ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించి విద్యార్థుల సంఖ్యను పెంచడానికి కృషి చేస్తూ, మీ పాఠశాలలకు, మండలానికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో నూతన ఉపాధ్యాయులు బొమ్మెర సతీష్, జక్కుల.అశోక్, అంబటి.అక్షయ, వనిత, మహేష్ ,రాజు,పరమేశ్వర్, మధుబాబు,శ్వేత శ్రీ తదితరులు మరియు మండల ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# అంజలి నిమ్బల్కర్ కు స్వాగతం పలికిన నర్సారెడ్డి భూపతి రెడ్డి

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 11 ( ప్రజా గొంతుక )తెలంగాణ రాష్టం లో నూతన డిసిసి అధ్యక్షుల నియామకం కొరకు ఏఐసీసీ నియమించిన జిల్లా అబ్జర్వర్ శ్రీమతి అంజలి నిమ్బల్కర్ కు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కి విచ్చేసి జిల్లా పార్టీ కార్యాలయంలో డిసిసి నియామకం కోసం బయోడేటాను పరిశీలనకు తీసుకొని జిల్లా ముఖ్య నాయకులతో ముఖాముఖి కార్యక్రమాన్ని అంజలి నిమ్బల్కర్ నిర్వహించారు.




ఈ కార్యక్రమంలో పిసిసి ఆర్గనైజర్లు, తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ పి.విజయా రెడ్డి, మల్కాజిగిరి నియోజకవర్గం ఇంచార్జ్ మైనంపల్లి హనుమంత్ రావు, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఎం.పరమేశ్వర్ రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్, కుత్బుల్లాపూర్ మాజీ శాసన సభ్యులు కూన శ్రీశైలం గౌడ్,మలిపెద్ది సుధీర్ రెడ్డి, టీపీసీసీ స్పోక్స్ పర్సన్ సత్యం శ్రీరంగం, టిపిసిసి జనరల్ సెక్రెటరీ పీసరి మైపాల్ రెడ్డి లతో కలిసి పాల్గొన్న మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి.




# ఎన్నికలకు బీఎస్పీ సన్నద్ధం అన్ని స్థానాల్లోపోటీకిరాజనర్సయ్యపిలుపు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ శ్రేణులు సమగ్రమైన సిద్ధతతో ముందుకు సాగాలని పార్టీ జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల రాజనర్సయ్య పిలుపునిచ్చారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, "బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ పార్టీ హెూదా కలిగిన రాజకీయ శక్తి. రాష్ట్ర ఎన్నికల సంఘం మా పార్టీకి అధికారికంగా ఏనుగు గుర్తును కేటాయించడం గర్వకారణం" అని అన్నారు.రాజనర్సయ్య మాట్లాడుతూ, "రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా ప్రతి స్థానంలో బీఎస్పీ తరపున బలమైన అభ్యర్థులను నిలబెడతాము. గ్రామీణ స్థాయిలో అణగారిన వర్గాల అభివృద్ధి కోసం, సమాన హక్కుల సాధన కోసం బీఎస్పీ శ్రేణులు కట్టుబడి పని చేయాలి" అని తెలిపారు. ప్రజల సమస్యలను ప్రజాస్వామ్య పంథాలో పరిష్కరించే ధ్యేయంతో పార్టీ పనిచేస్తోందని, గ్రామీణ ప్రజల్లో పార్టీ సిద్ధాంతాలు విస్తృతంగా చేరేలా ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇంఛార్జి పెగ నరేష్, పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇంఛార్జి శీపెల్లి కొమురయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మండలాల్లో సిసిఐ కొనుగోలుకేంద్రాలుఏర్పాటుచేయాలి

సీసీఐ నిర్ణయించిన ధర ప్రకారం కొనుగోలు చేయాలి అన్నవరపు సత్యనారాయణ డిమాండ్ ప్రజా గొంతుక అక్టోబర్ 11 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి




మండలాల్లో రైతులు పండించే అన్ని రకాల పంటలకు మండలాల్లో రైతాంగానికి అందుబాటులో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి సీసీఐ నిర్ణయించిన మద్దతు ధర ప్రకారం కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ములకలపల్లి మండలం తెలంగాణ రైతు సంఘం కమిటీ లక్ష్మీ నరసయ్య అధ్యక్షుతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ. 2025 26 సంవత్సరానికి కాను సీసీఐ 8110 రూపాయలు క్వింటాకి మద్దతు ధర నిర్ణయించిందని నేడు పత్తి సీజన్ వచ్చేసరికి 6000 నుంచి 7000 మధ్యలో కొనుగోలు చేస్తున్నారని ఇది రైతాంగని దగా చేయడం తప్ప మరొకటి కాదని ఆయన అన్నారు.పత్తి పండితున్న అన్ని మండలాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు రవాణా సౌకర్యాన్ని కల్పించాలని లేకుంటే రవాణా భారం రైతాంగం భరించవలసి వస్తుందని ఆయన తెలిపారు ములకలపల్లి నుండి సుజాతనగర్ జూలూరుపాడు వరకు ట్రాన్స్పోర్ట్ ఖర్చులు బాగా పెరిగే అవకాశం ఉందని ములకలపల్లి కేంద్రంగానే సీసీఐ కేంద్రాన్ని ఏర్పాటు చేసి పత్తి కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు రైతాంగం ఒకవైపు పురుగుల భారీ నుండి అతివృష్టి అనావృష్టి వర్షాలకు పంటలను రక్షించుకుంటూ వస్తున్నారని నేడు మార్కెట్లో అమబోయేసరికి రేటు లేకుండా దళారులు మాఫియా వాళ్ళు రైతులని మోసం చేయడానికి చూస్తున్నారని ఆయన అన్నారు ప్రభుత్వం జోక్యం చేసుకొని అన్ని కేంద్రాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు మేరకు 11,500 గిట్టుబాటు ధర కల్పించవలసి ఉండగా కేంద్ర ప్రభుత్వం మాత్రం 8110 రూపాయలకు గిట్టుబాటు ధర కల్పించడం రైతులను మోసం చేయడమేనని ఆయన అన్నారు రైతు కష్టాన్ని ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని దీనిపై దేశవ్యాప్త పోరాటాలకు రైతాంగం సన్నతమవుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఊకంటి రవికుమార్ బైరు ప్రసాద్ కుంజ రామ్మూర్తి గడ్డం వెంకటేశ్వర్లు శ్రీదేవి హేమాని శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే దొంతి ని కలిసిన ఖాదర్ పేట గ్రామ కాంగ్రెస్ నాయకులు.



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 11 అక్టోబర్ 2025. ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ని ఖాదర్ పేట గ్రామ కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసారు.నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి తల్లి గారు కాంతమ్మ గారు ఇటీవల మరణించగా ఈ రోజు హన్మకొండ లో స్వ గృహంలో కాంతమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారిని కలిశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు గూడ మహేందర్, గ్రామ కాంగ్రెస్ నాయకులు చాపల మధుకర్ , పెంతల రాజు , నిలిగొండ సూరయ్య , ఉప్పుల దేవేందర్ , పెండ్లి రాజేందర్ , చెవ్వ మల్లయ్య, కూస కుమారస్వామి, రవి , రాంకుమార్ , కేశపాక మల్లయ్య, వడ్డే రాజు , ముస్కురాజు , కదూరి రాజకుమార్, చిట్టి రవి ,లక్కారుసు రఘు, గొనె సాయిబాబు , కూస సాయిబాబు , కుమార్ , అరిగాల రాజు , రాజేష్ , కుమారస్వామి , చెంచు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులుగిరవేనశ్రీనివాస్యాదవ్

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట ప్రతినిధి/ రాజు శుక్రవారం రోజున కోరపల్లి గ్రామానికి చెందిన కొత్తగట్టు రాజయ్య గారు అనారోగ్యం కారణంగా మరణించినారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబ నిరుపేద కుటుంబ కాబట్టి వారి కుటుంబ సభ్యులకు కోరపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గిరవేన శ్రీనివాస్ యాదవ్ గారు రూ. 5000/- ఆర్థిక సహాయం అందించారు, తన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు దొగ్గల భాస్కర్ పాల్గొన్నారు



# శ్రీ శివ పంచాయతన రహిత ధ్వజ స్తంభ కార్యక్రమంలో పాల్గొన్న

నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ప్రజా గొంతుక న్యూస్ 11 10 2025 మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం దామరంచ గ్రామ పంచాయతీ పరిధిలోని అక్కమ్మపల్లి - దామరంచ గ్రామంలో శ్రీ శివపంచాయతన సహిత ధ్వజస్థంభ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమానికినర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుడు జన్మ దైవ దేవతల మూర్తులతోని మొదలవుతుందని భగవంతుడు పుట్టించినటువంటి మానవుని తాను మొదటిలోని బ్రహ్మ రాసిన రాత గీత దాటిన ప్రతి మానవుడు మానవ రూపంలోని అనుభవిస్తాడని ప్రతి ఒక్కరూ దేవత మూర్తులను దైవ దినంగా ప్రార్థించి ప్రతి ఒక్కరూ నిత్యం పూజలను నిర్వహించి ఎటువంటి అరాచకాలకు అక్రమలకు పాటుపడకుండా దేవత మూర్తులను పూజిస్తే సకల సౌభాగ్యాలతో కుటుంబ సభ్యులతో నిత్యం సుఖ సంతోషాలతో ఉంటారని దేవుడు లేనిదే మానవుడు లేడని పుట్టుకతో ఒకరం వస్తాం చావుతో నలుగురుతో తీసుకు వెళ్లి ఒకరిని జీవం లేని దేహాన్ని మట్టిలో కూడ్చి మరల తిరిగి చూడకుండా రావడమే తప్ప మానవజాతి బ్రతికి ఉన్నంతసేపు పుణ్యం చేస్తూ ఇతర వ్యక్తులకు ఎంతో కొంత సహాయం చేస్తే ఆ భగవంతుడి దీవెనలు ఉంటాయని స్వార్థాలను వీడి ప్రేమ ఆప్యాయతలతో అందరూ కలిసిమెలిసి ఉంటూ ఒకరు ఆపదలో ఉంటే వారికి తోషి విధంగా సహాయం చేస్తే ఎంతో పుణ్యం దొరుకుతుందని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి దామరంచ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.











# జోహార్ నాగటి నారాయణ సార్

గండీడ్ అక్టోబర్ 11 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని టిఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం ప్రారంబానికీ ముందుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యుటిఎఫ్ అధ్యక్షులు నాగటి నారాయణ సార్ గారి మూడవ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన గండీడ్ మండల అధ్యక్షులు గంట శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య,మహమ్మదాబాద్ ఉపాధ్యక్షులు బి.సాయన్న కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె. రవి కుమార్, ఎన్. వెంకటేష్ సీనియర్ నాయకులు ఎన్.కిష్టయ్య, ఉపాధ్యక్షులు ఉమాదేవి, అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు

# ఓదెలలో ప్రభుత్వ భూమిపై ప్రజా

## భవనాల నిర్మాణం కోరుతున్న గ్రామ ప్రజలు






ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండల కేంద్రంలో ఊర చెరువు సమీపంలోని సర్వే నంబర్లు 714, 715లో కలిపి దాదాపు 2.27 గుంటల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో సర్వే నంబర్ 714లో 1.29 గుంటలు, సర్వే నంబర్ 715లో 0.98 గుంటలు ప్రభుత్వానికి చెందుతాయి. ఈ స్థలంలో గ్రామ ప్రజల సౌకర్యార్థం సబ్ పోస్ట్ ఆఫీస్, గ్రంథాలయం, ఆయుర్వేదిక్ హాస్పిటల్, రైతు సహకార సంఘ భవనం లాంటి ప్రజాపయోభివృద్ధి భవనాల నిర్మాణం చేయాలని గ్రామస్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.అదే విధంగా ఇందులో మహిళా భవనం నిర్మిస్తే గ్రామ మహిళలకు ఎంతో సౌకర్యంగా ఉండి, మహిళా సంఘాల కార్యకలాపాలకు కేంద్రంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. ఈ స్థలానికి సమీపంలోనే బస్టాండు, కూరగాయల మార్కెట్, అంగన్వాడీ కేంద్రం, పశువైద్యశాల, శివాలయం, గ్రామపంచాయతీ కార్యాలయం ఉండటంతో అన్ని ప్రజా సదుపాయాలు ఒకే ప్రాంతంలో కేంద్రీకృతమవుతాయని వారు తెలిపారు.గ్రామంలో దాదాపు 12 వేల పైచిలుకు జనాభా ఉండటంతో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ స్థలంలో పై భవనాల నిర్మాణం అత్యంత అవసరమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. లేకపోతే ఈ ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురయ్యే అవకాశం ఉందని, ఇప్పటికే కొంతభాగం ఆక్రమించబడిందనే ఆరోపణలు వస్తున్నాయని వారు తెలిపారు. ఇటీవల ఈ ప్రాంతంలో పోచమ్మ గుడి నిర్మాణం పూర్తవడం కూడా ఈ స్థలం ప్రాముఖ్యతను మరింత పెంచిందని గ్రామస్థులు అన్నారు.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని పై భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టి, ఈ ప్రభుత్వ భూమిని రక్షిస్తూ దాని చుట్టూ హద్దులు నిర్ణయించాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# పార్థివ దేహానికి నివాళులు ఆర్పించిన హై కోర్ట్ న్యాయవాది. ఏ కే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్:అక్టోబర్:11 నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం త్రిపురారం మండలం కొనతాలపల్లి గ్రామానికి చెందిన యువకుడు పగిడి రమేష్ యాదవ్ అకాల మరణం చెందడం జరిగినది అట్టి విషయాన్ని గ్రామ యువత ద్వారా తెలుసుకొని వారి గ్రామానికి వెళ్ళి పూల మాల తో పార్థివ దేహానికి నివాళులు ఆర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన లిహై కోర్ట్ న్యాయవాది,ఏ కే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్, నియోజకవర్గ బిసి సంఘం నాయకులు గుంగుల అంజి యాదవ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేకల శ్రీకాంత్,రావుల కోటేష్ యాదవ్, గంగుల లింగస్వామి, జానపాటి వేణు యాదవ్,వెంకన్న యాదవ్, మన్నెం కోటి,రాము, లక్ష్మణ్, గోవింద్ గ్రామ పెద్దలు మరియు యువత తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టిన టాటా మ్యాజిక్

యువకుడికి స్వల్ప గాయాలు వెంకటాపురం, అక్టోబర్ (11) ప్రజా గొంతుగా న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా,వెంకటాపురం నుండి చర్ల వెళ్లే ప్రధాన రహదారిపై మండల పరిధిలోని వీరభద్రవరం ఆయిల్ బంకు సమీపంలో శనివారం టాటా మ్యాజిక్ వాహనం అదుపు తప్పి రహదారి పక్కనున్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ప్రమాదం సమయంలో విద్యుత్ సరఫరా కొనసాగుతున్న ప్పటికీ అదృష్టవశాత్తు షార్ట్ సర్క్యూట్ జరగలేదు. బ్రేకులు ఫెయిల్ కావడంతో వాహనం వ్యవసాయ మోటార్ లైన్ స్తంభం, ట్రాన్స్ఫార్మర్ ని ఢీ కొట్టింది. డ్రైవర్ ఒక్కరే వాహనంలో ఉండగా కిందికి దూకడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. సమాచారం అందిన వెంటనే వెంకటాపురం విద్యుత్ శాఖ సిబ్బంది అక్కడికి చేరుకుని విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. ఈ ఘటనపై టాటా మ్యాజిక్ వాహనంపై నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 12 అక్టోబర్ 2025

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు గండీడ్ అక్టోబర్ 11 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం చెన్నాయపల్లి తాండ గ్రామపంచాయతీ పరిధిలోని మాలగుడిసెలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఈరోజు పరిగి ఎమ్మెల్యే %డ% డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాల పెద్ద అంజిలయ్య,చిన్న అంజిలయ్య, మాల రమేష్,మాల సురేష్,మాల కృష్ణ,కర్నె వెంకటయ్య,కర్నె రమేష్, మద్దూర్ వెంకటయ్య,గిరిమోని మొగులయ్య తదితరులు సహా సుమారు 50 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి గారు పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్‌లో చేరిన నాయకులు మాట్లాడుతూ.ప్రజల కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మాకు ఆకర్షణగా మారాయి.అందుకే ఈ రోజు కాంగ్రెస్ కుటుంబంలో చేరుతున్నాము.పరిగి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారు.గ్రామాల సమస్యలను పరిష్కరించడంలో,ప్రజా సంక్షేమ పథకాల అమలులో ఆయన చూపుతున్న చొరవ మాకు ఎంతో ప్రేరణనిచ్చింది.అందుకే ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నాం” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో. టిపిసిసి మెంబర్ నరసింహారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ కార్యదర్శి మోహన్ నాయక్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,మల్లెల వెంకన్న గౌడ్,కొంరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.




## గిరిజన తండా ప్రజలే వాడి టార్గెట్.!

వీడు మామూలోడు కాదు..!నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:11 నమ్మించి ప్రజల నుంచి కోట్లల్లో డబ్బులు దండుకొని విలాసవంతమైన జీవితం...50 కోట్లు మోసం బహిర్గతం చేసిన జిల్లా పోలీసులునిందితుడు రామవత్ బాలాజీ నాయక్ అరెస్ట్...విలువైన ఆస్తి పేపర్లు, డాక్యుమెంట్లు, వెంచర్ల పత్రాలు, ఫామోసుల డాక్యుమెంట్స్, ఖరీదైన కార్లు స్వాధీనం... నల్లగొండ: గ్రామీణ గిరిజన తండాల ప్రజలను లక్ష్యంగా చేస్తూ అధిక వడ్డీ ఆశతో సుమారు 50 కోట్ల మోసం చేసిన కేసులో రామవత్ బాలాజీ నాయక్ ను నల్లగొండ పోలీసులు అరెస్ట్ చేశారు. గుడిపల్లి పోలీసు స్టేషన్లో నిందితుడిపై %జతీ.చీశ%.153,154,157/2025 లో కేసులు నమోదు చేయబడ్డాయి ం సెక్షన్లు: 316(2), 318(4) %దీచీ% మరియు తెలంగాణ స్టేట్ ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం, బాలాజీ గ్రామీణ తండాల నుంచి సుమారు 106 మంది బాధితుల వద్ద నుంచి నెలకు 10% వడ్డీ అంచనాతో ప్రామిసరీ నోట్ల ద్వారా డబ్బు వసూలు చేసినట్టు నిర్ధారించారు. నిందితుడి వద్ద నుండి ఖరీదైన ఫార్చునర్-స్కార్పియో వంటి కార్లు, విలువైన ఆస్తి పత్రాలు, 7 సెల్‌ఫోన్లు, 113 ప్రామిసరీ నోట్లు స్వాధీనం చేశారు. అలాగే మిర్యాలగూడ, హైదరాబాద్-హయత్‌నగర్, దామరచర్ల ప్రాంతాల్లోని ఇళ్లు, భూములను కూడా జప్తు చేసినట్లు పోలీసులు తెలిపారు. రియల్-ఎస్టేట్, స్టాక్-మార్కెట్ మరియు సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో పెట్టుబడుల పేరుని వాడి చాలా నష్టం ఏర్పడినట్లు గుర్తించారు. బాధితులు మధ్యవర్తులను నమ్మి తక్షణ నిర్ణయాలు తీసుకోవద్దు ఎవరికైనా ఇంకా బినామీ లేదా సంబంధిత సమాచారం ఉంటె వెంటనే గుడిపల్లి పోలీస్ స్టేషన్‌కు చేరవేయాలని కోరారు. పోలీసులు బినామీలపై ప్రత్యేకం నిఘా పెట్టి, స్వాధీనం చేసిన ఆస్తులు కోర్టు ద్వారా బాధితులకు రికవరీ చేయడానికి చర్యలు ప్రారంభించినట్లు చెప్పారు. ఈ కేసుపై పూర్తి విచారణ కోసం అడిషనల్ %ూ% ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని, నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగింది. బాధితులకు న్యాయం వచ్చే వరకు పోలీసులు బాధితులకు తోడుగా ఉంటామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.



## నాలా విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 11 (ప్రజాగొంతుక) : చందానగర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువు అలుగు నుండి గంగారం చెరువు వరకు నాల విస్తరణ పనులలో భాగంగా రూ.18 కోట్ల 92 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న ఆర్ సిసి బాక్స్ డ్రైన్ నిర్మాణం పనులను, సైడ్ వాల్స్ నిర్మాణం, నాల విస్తరణ నిర్మాణం పనులను ఎస్ ఎన్ డి పి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నాలల విస్తరణ పనులు చేపట్టడంతో ఎన్నో ఏండ్ల వరద ముంపు సమస్య కు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. నాల విస్తరణ పనులను వేగంగా చేయాలని, పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.. ప్రజా అవసరాల దృష్ట్యా ప్రథమ ప్రధాన్యతలో విస్తరణ పనులు చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, డీఈ ధీరజ్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ , తదితరులు పాల్గొన్నారు.



## గేటెడ్ కమ్యూనిటీ వాసులతో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి చిట్ చాట్

శేరిలింగంపల్లి ప్రతినిది అక్టోబర్ 11 (ప్రజాగొంతుక) : నల్లగండ్ల అపర్ణ, అపర్ణ జోన్, మంజీరా డైమండ్, అపర్ణ లైఫ్, అపర్ణ జినీత్, అపర్ణ సరోవర్ గేటెడ్ కమ్యూనిటీ వాసులతో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ ప్రత్యేక సమావేశమై వారితో చిట్ చాట్ నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గేటెడ్ కమ్యూనిటీ వాసులు నియోజకవర్గంలో నెలకొన్న కొన్ని ముఖ్యమైన అంశాలను లేవనెత్తుతూ అందులో ముఖ్యమైనవి, ట్రాఫిక్ సమస్యలు గానీ, లేక్ సమస్యలు గానీ,రోడ్లు, డ్రైనేజీలు, వాతావరణ పొల్యూషన్, సరైన విద్యా, ఆరోగ్యం పట్ల కేంద్ర ప్రభుత్వం ద్రుష్టి సారించాలని కమిటీ వాసులు కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఎంపీ నేటి సమాజంలో ఇతరుల సౌకర్యాల కోసం ఆలోచించడం అరుదుగా ఉంటుంది, కానీ మీరు సమాజం బాగుకోసం, సమాజంలో మార్పు తీసుకురావడం కోసం మీరు సూచించిన సూచనలు మీరు లేవనెత్తిన సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి పార్లమెంటులో లేవనెత్తుతానానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. స్థానికంగా సమస్యలను స్థానిక అధికారులతో, స్థానిక పార్లమెంటు సభ్యులతో చర్చించి సమస్యలు పరిష్కరిస్తామని రవికుమార్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గేటెడ్ కమ్యూనిటీ అధ్యక్షులు, మహిపాల్ రెడ్డి, రాధాకృష్ణ యాదవ్, వసంత్ యాదవ్ శివా సింగ్, వరలక్ష్మి, వినీత సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## చిత్తు కాగితాల పేరుతో కన్నింగ్ లేడి

బోనకల్ మండలం రాయన్నపేటలో మహిళా దొంగ అరెస్ట్చిత్తు కాగితాలు,ప్లాస్టిక్ వస్తువులు ఎరుకుంటూ ఇంట్లోకి చొరబాటుప్రజా గొంతుక న్యూస్ // మధిర ప్రతినిధిఇరుగు పుల్లారావు బోనకల్ మండలం రాయన్నపేట గ్రామంలో దొంగతనానికి పాల్పడిన మహిళను గ్రామస్థులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు.చిత్తు కాగితాలు,పాత ప్లాస్టిక్,పేపర్లు, పాత సామాన్లు వేరుచేసే వాళ్లమని చెప్పి గ్రామాల్లో తిరుగుతూ తాళాలు వేసి ఉన్న ఇళ్లను గుర్తించి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది.తాళాలు పగలగొట్టి ఇంట్లో దొంగతనంగ్రామంలో ఒక ఇంటి తాళాలను పగలగొట్టి లోపలికి ప్రవేశించిన ఆ మహిళ, ఇత్తడి మరియు రాతిండి సామాన్లను దొంగిలించిందని సమాచారం.గ్రామస్థుల అప్రమత్తతతో పట్టుబడిగ్రామంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఆ మహిళను గ్రామస్తులు గమనించి ప్రశ్నించగా, ఆమె దొంగతనం చేసిన విషయం వెలుగుచూసింది.వెంటనే గ్రామస్థులు ఆమెను అదుపులోకి తీసుకొని బోనకల్ పోలీసులకు అప్పగించారు.

## దూల్మిట్టలో మృతుల కుటుంబాలకు పరామర్శ. “జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి”



(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)
అక్టోబర్:11:: దూల్మిట్ట న్యూస్:: సిద్దిపేట జిల్లా, దూల్మిట్ట గ్రామానికి చెందిన దుబ్బుడు పాపి రెడ్డి మరియు అదే గ్రామానికి చెందిన తాళ్ళపల్లి రామస్వామి ఇటీవలే అనారోగ్య రిత్య మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి శనివారం దూల్మిట్ట మండల మరియు చేర్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వెళ్ళి, మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం మృతుల చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. వారి వెంట దూల్మిట్ట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోల సాయిలు గౌడ్, చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు లత, గ్రామ శాఖ అధ్యక్షుడు చెప్పాల అనిల్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు నాగిళ్ల బుచ్చిరెడ్డి, బెక్కల్ దేవస్థాన చైర్మన్ చొప్పరి మల్లేశం, మండల కార్యదర్శి కనక రాములు, మాజీ సర్పంచులు సందీటి లక్ష్మి, సుద్దాల రేణుక, నరసింహులు, యాదగిరి, పాలిటీ శ్రీనివాస్, జగన్మోహన్ రెడ్డి, బందల పాపిరెడ్డి, చిన్నోజు రాజు, చిన్నోజు బ్రహ్మచారి, నాచగోని నరహరి, రావుల కమలాకర్, బెక్కల్ గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహులు, యూత్ నాయకులు తూశాలపురం బాబు, చిలుక గోవర్ధన్ , సుద్దాల సాయి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పలు మండలాల నాయకులు, చేర్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జీవో నెంబర్ 64 ను రద్దు చేయాలి

డైలీ వేజ్ కార్మికుల పోరాటానికి అండగా తెలంగాణ రైతు సంఘంప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: జీవో నెంబర్ 64 ను రద్దుచేసి టైం స్కేల్ ఇవ్వాలనే డిమాండ్లతో ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న డైలీ వేజ్ కార్మికుల పోరాటానికి అండగా ఉంటామని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యలమంచి వంశీకృష్ణ తెలిపారు. శనివారం మండల పరిధిలోని లక్ష్మీనగరం ఆశ్రమ పాఠశాల గేటు ఎదురుగా గత నెల రోజుల నుంచి సమ్మె చేస్తున్న కార్మికుల దీక్ష శిబిరాన్ని సందర్శించి వారి పోరాటానికి మద్దతు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 31 రోజులుగా సమ్మె చేస్తున్న వారిని ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమైన చర్య అని అన్నారు. జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం 26,800 జీతం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వీరికి వ్యతిరేకంగా ఉన్న జీవో నెంబర్ 64 ని తక్షణం రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వీరికి ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని రాష్ట్రవ్యాప్తంగా ఐటిడిఏ ఆధ్వర్యంలో నడుస్తున్న పోస్ట్ మెట్రిక్ హాస్టల్లలో దాదాపు 618 మంది, ఆశ్రమ పాఠశాలలో 3070మంది, హాస్టళ్లల్లో దాదాపు 400 మంది వర్కర్లు పనిచేస్తున్నారు. భద్రాచలం ఐటిడిఏ పరిధిలోని 30 పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లల్లో దాదాపు 100 మంది, దాదాపు 70 ఆశ్రమ స్కూళ్లల్లో 400 మంది పనిచేస్తున్నారు. వీరందరికీ న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి సరియం కోటేశ్వరావు, రైతు సంఘం మండల కమిటీ సభ్యులు కాక కృష్ణ, డైలీ వేజ్ వర్కర్స్ జిల్లా కార్యదర్శి హీరా లాల్, సమ్మక్క, బాపనమ్మ, సత్యనారాయణ, లక్ష్మి, భద్రమ్మ, తాటి పాపారావు, లక్సయ్య, రాజు, రామక్కతదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు చిన్నారులు బావిలో పడిమృతి



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 11 అక్టోబర్ 2025.మహబూబాబాద్ జిల్లా , కొత్తగూడ మండలం, ఎంచగూడెం గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే దసరా పండుగ సెలవుల్లో ఎంచబడి గ్రామానికి రావడం జరిగింది. గ్రామానికి చెందిన ఇటికాల నరసయ్య స్వాతి దంపతుల కుమారుడు రితిక్, నరసయ్య సోదరి అనిత శ్రీనివాస్ దంపతుల కుమారుడు జతిన్ , అమ్మ మీ ఇంటికి వచ్చారు. కుటుంబ సభ్యులు అందరూ వారి బంధువులు చనిపోవడంతో వేరే గ్రామానికి వెళ్లారు. పేరు ఇద్దరూ మాత్రమే ఇంటి వద్ద ఉన్నారు. ఇంటి పక్కనే ఉన్న వ్యవసాయ బావి వద్ద బహిర్భూమికి వెళ్లిన చిన్నారులు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందారు. బావి వద్ద చెప్పులు , బట్టలు ఉండడంతో, గ్రామస్తులు వెతకడంతో, బావి వద్ద చిన్నారుల మృతదేహాలు లభించాయి. సంఘటన స్థలానికి చేరుకున్న కొత్తగూడ ఎస్ఐ రాజ్ కుమార్ స్వయంగా రంగంలోకి దిగి , వివరాలు సేకరించి , దర్యాప్తు కొనసాగించారు. బాధాకరమైన సంఘటన జరగడం వల్ల గ్రామంలో విషాదఛాయలు చోటుచేసుకున్నాయి.



## క్యాన్సర్ రోగికి ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: మండల పరిధిలోని నిరుపేద క్యాన్సర్ రోగికి బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్ సంస్థ ఆర్థిక సహాయం చేసింది.దుమ్ముగూడెం మండలంలోని పైడాకులమడుగు గ్రామంలో గల కుంజా లక్ష్మి (55) అనే వితంతు మహిళ గత కొంత కాలంగా కాలేయానికి సంబంధించిన క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుంది.హైదరాబాద్ లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రికి మళ్ళీ వెళ్లాల్సి ఉండగా దారి ఖర్చులకు డబ్బులు లేక రోజూ వాయిదా పడుతుంది.ఇది గమనించిన స్థానికంగా గల బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్ సపోర్టర్ కుంజా నాగార్జున తన కష్టం గురించి బిఎల్ఎఫ్ నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.స్పందించిన నిర్వాహకులు పూర్తి వాస్తవాలు తెలుసుకుని ధైర్యం చెప్పి వారింటికి వెళ్లి బిఎల్ఎఫ్ గౌరవ సభ్యులందరి తరపున 2000/-రూ చిరు ఆర్థిక సాయం అందించి అండగా నిలవడం జరిగింది.బిఎల్ఎఫ్ ఉపాధ్యక్షుడు కణితి రాజు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న లక్ష్మి మెరుగైన వైద్యానికి దాతలు మానవత్వంతో చేయి అందించాలి అని దాతలకు పిలుపునిచ్చారు.సాయం చేయదలచిన వారు లక్ష్మి వాళ్ళ అక్క కొడుకు కుంజా నాగార్జున 6302920445 అనే నెంబర్ కి సంప్రదించగలరని మనవి చేసారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఎఫ్ ఉపాధ్యక్షుడు కణితి రాజు, గౌరవ సభ్యులు తుర్రం రాజారావు,గొంది శ్రీరాములు,కుంజా నాగార్జున,ఇర్ప శ్రీను,శ్యామల వీరాస్వామి, శీలం బాలకృష్ణ,పైడాకులమడుగు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మధుకర్ ది ఆత్మహత్య కాదు కాంగ్రెస్ నాయకులు చేసిన హత్య

## కేంద్ర ఓం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్





ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్మంచిర్యాల జిల్లా శనివారం కాంగ్రెస్ నాయకుల వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న బీజేపీ మండల అధ్యక్షులు నీల్వాయి గ్రామంలో ఏట మధుకర్ కుటుంబాన్ని పరామర్శించిన కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూమధుకర్ కుటుంబానికి అండగా పార్టీ తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామనిమధుకర్ మృతిని ఆత్మహత్యగా భావించడం లేదు.. ఇది కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన హత్యగా భావిస్తున్నాను భారతీయ జనతా పార్టీ నాయకులు ఆత్మహత్య చేసుకునే నాయకులు కాదు.మా నాయకులు ఆత్మహత్యలు చేసుకునే స్థితికి తీసుకొచ్చారంటే ఏ విధముగా వేధింపులకు పాల్పడ్డారో అర్థమౌతుంది.రాష్ట్రంలో కాంగ్రెస్ గుండా రాజకీయం నడుస్తుందిమధుకర్ మృతికి కారకులైన వారిని 48 గంటల్లోగా అరెస్ట్ చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని నిందితులను అరెస్ట్ చేయకపోతే హైదరాబాద్ లోని డీజీపీ ఆఫీసుతో పాటు రామగుండం సీపీ కార్యాలయాన్ని ముట్టడిస్తాము. హెచ్చరించినారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చినారు

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ,మృతుల కుటుంబాలకు ఆపదలో నేనున్నానని, బాధపడవద్దని తన వంతు సహాయంగా ఎన్నో కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకుంటూ అండగా నిలుస్తున్న పోతుల రాములు యాదవ్ మరో కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.పోచన్నపేట గ్రామానికి చెందిన ఆరె మల్లేష్ కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగినది. ఈ వార్త తెలుసుకున్న సామాజికవేత్త, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతుల రాముల యాదవ్ వారి కుటుంబాని పరామర్శించి, మనోధైర్యాన్ని నింపి ,5000 రూపాయలు ఆర్థిక సహాయంగా అందించారు .వారి కొడుకు ఆరె ప్రవీణ్, వీరి వెంట గౌడ సంఘం అధ్యక్షులు తీగల నాగేష్ , బొందుగుల మల్లేష్, నర్మట బాలరాజు, దత్తపు లాజర్, బుడిగే రామచంద్రం, సద్ది నర్సిరెడ్డి, మామిడి ఐలయ్య, నర్సింగా ఎల్లేష్, కోక్కలకొండ సిద్దయ్య, శ్రీపతి అనిల్ కుమార్ ,తదితరులు పాల్గొనడం జరిగింది.

# గోదాంలో చోరీ కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్



మనోహరాబాద్ 11అక్టోబర్(ప్రజా గొంతుక) మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని ఐటీసీ గోదాంలో సిగరెట్ బాక్సులను దొంగతనం చేసిన కేసులో పోలీసులు ఇద్దరు నిందితులను శనివారం అరెస్టు చేసారు.నిందితులు మండలంలోని జీడిపల్లి గ్రామానికి చెందిన మైదరబోయిన శ్రీకాంత్,కోనాయిపల్లి(పీటీ) కి చెందిన చెట్టి మహేష్ లు కాగా,వారి నుండి చోరీ చేయబడిన పది లక్షల రూపాయల విలువైన సిగరెట్ బాక్సులను,రూ.8 లక్షల నగదును,చోరీకి వాడిన మూడు వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇద్దరు నిందితులు గత కొన్ని సంవత్సరాలుగా మండల పరిధిలోని జీడిపల్లిలో గల ఐటీసీ గోదాంలో డ్రైవర్లుగా పనిచేస్తూ ఒకరితో ఒకరు పరిచయం అయ్యారు.ఆ తర్వాత వారిద్దరూ దుర్వ్యసనాలకు అలవాటు పడి,వాహనాల ఫైనాన్స్ బకాయిలు,ఇంటి అప్పులు వంటి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు.దానితో వారు ఐటీసీ గోదాములో లోడవుతున్న సిగరెట్ బాక్సులను దొంగిలించి డబ్బు సంపాదించాలని పథకం వేశారు.వారాంతంలో ఎల్లో వింగ్ ట్రాన్స్పోర్ట్ కంపెనీకి చెందిన సిగరెట్ లోడ్ తో ఉన్న వాహనాలు ఛార్జింగ్ కోసమని పార్కింగ్ దగ్గర పెట్టడాన్ని,అదేవిధంగా గోదాములో ఉన్న భద్రతా లోపాలను గమనించారు.తాము దొంగతనం చేయడానికి అవకాశం కోసం ఎదురు చూసి,మొదటిసారిగా గత డిసెంబర్ 08న అర్ధరాత్రి గోడ దూకి గోదాములోకి ప్రవేశించి,ఛార్జింగ్ పాయింట్ లో సిగరెట్ లోడ్ తో ఉన్న టాటా ఏస్ (ఈవీ) వాహనం తాళాలను పగలగొట్టి రూ 8.30 లక్షల విలువైన సిగరెట్లు దొంగతనం చేసి,వాటిని బయటి మార్కెట్ లో అమ్మి సొమ్ము చేసుకున్నారు.తిరిగి అదే తరహాలో మే18 న రూ.15 లక్షల విలువైన సిగరెట్లును దొంగతనం చేశారు.అదేతరహాలో సెప్టెంబర్ 21న సుమారు రూ10 లక్షల విలువైన సిగరెట్ల దొంగతనానికి పాల్పడినారు.ఈ మూడు దొంగతనాలలో సుమారు 33 లక్షల విలువగల సిగరెట్ బాక్సులను దొంగిలించి,వాటిని చెట్టి మహేష్ వ్యవసాయ భూమిలో దాచిపెట్టి,తర్వాత వీలు చూసుకోని,తప్పుడు వివరాలు చెప్పి రిటైల్ వ్యాపారస్తులకు అమ్మివేసినారు.రెండు సార్లకు సుమారు రూ.18.64 లక్షలను సంపాదించి వాటిని సమానంగా పంచుకున్నారు.అయితే నిందితులు మూడవసారి చోరీ చేసిన సిగరేట్లను అమ్మడానికి సరి అయిన వ్యక్తి కోసం ఎదురు చూస్తూ,8500 సిగరెట్ ప్యాకెట్లతో ఉన్న 9 సంచులను టాటా ఇంట్రా గూడ్స వాహనం నం.%ఋ%354437 లో అమ్మకానికి తరలిస్తుండగా,వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న మనోహరాబాద్ ఏస్ఐ సుభాష్ గౌడ్ అనుమానంతో వాహనాన్ని ఆపి పరిశీలించగా సిగరెట్ ప్యాకెట్లలోడును గమనించి వాటి యొక్క ఇన్వాయిస్ పత్రాలు చూపించమని అడగగా,నిందితులు సరైన వివరాలు చెప్పకపోవడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించగా,ఇప్పటి వరకు 33 లక్షల విలువ గల సిగరెట్ లను చోరీ చేసినట్లు ఒప్పుకొన్నారు.నేరాలకు ఉపయోగించిన వాహనాలను,తమ అవసరాలకు ఖర్చు చేయగా మిగిలిన దొంగ సొత్తును స్వాధీనం చేసుకున్నారు.ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్ కు తరలించినట్లు ఏస్ఐ సుభాష్ గౌడ్ తెలిపారు.



# పైసా రాజశేఖర్ కు ఘన సన్మానం

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా 10 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోషల్ వాయిస్ ఫౌండేషన్ మరియు జనగామ రచయిత సంఘుల ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ సంబరాలు జరుపుగా దానికి ముఖ్య అతిథిగా తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పాల్గొని జిల్లా ఉద్యమ కారులకు సన్మానం చేయడం జరిగింది,ఈ సందర్భంగా జనగామ జిల్లా ఉద్యమ కారుడు పైసా రాజశేఖర్ ను శాలువ తో సత్కరించటం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

# రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డీ



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో బచ్చన్నపేట మండల ఇంచార్జి బండకింది హరిబాబు అధ్యక్షతన మాజీ ఎంపీటీసీ మొహమ్మద్ మాసూద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమమం ముఖ్య అతిధి గా కొమ్మూరి ప్రశాంత్ పాల్గొని ముఖ్య కార్య కర్తలతో కలసి మాట్లాడారు. ప్రజా సంక్షేమ పథకాలెన్నో ప్రజా ప్రభుత్వం నెరవేర్చుతుంది. మన ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే మహిళలకు ఫ్రీ బస్సు, ఆరోగ్య శ్రీ పది లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నిరుద్యోగులకు 80 వేల ఉద్యోగాలు, ఎన్నో ఏళ్ల నుండి ఎదురు చూస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు ప్రమోషన్లు. రైతు బందు, ఎక కాలం లో 2 లక్షల రుణమాఫీ చేసింది మరియు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు తప్ప 10 ఏండ్ల బిఆర్ఎస్ పరిపాలనలో ఊరికి ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా కట్టించలేదు మన ప్రజా ప్రభుత్వం ఇండ్లు లేనటువంటి పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు విడుతల వారీగా ఇవ్వడం జరుగుతుందని స్థానిక సంస్థ ల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న,ప్రధాన మండల కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా సందీప్, జంగిటి విద్యనాథ్, ఇజ్జగిరి రాములు,జిల్లారాజేశ్వర్, రవీందర్ రెడ్డి, ఆముదాల మల్లారెడ్డి, నల్లగొని బాలకిషన్ ,నిడిగొండ శ్రీనివాస్ , టిపిసిసి జాయింట్ కన్వీనర్ జంగిటి నరేష్,వంచ వెంకట్ రెడ్డి, గిద్దల రమేష్, జ్యోతి భాస్కర్ ,నరేష్ , గుర్రం బాలరాజు, బొట్టు గణపతి,కోక్కలకొండ బాబు, కొండా హరికృష్ణ, మండల మహిళా అధ్యక్షురాలు అమ్రాజ్ భాగ్యలక్ష్మి, గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## జర్నలిస్ట్ ను పరామర్శించిన

# ఆవుల రాజిరెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ / మెదక్ జిల్లా వెల్దుర్తి మండల జర్నలిస్ట్ పరమేష్ మాతృ మూర్తి మరణించడం తో ఆయనను వారి కుటుంబాన్ని పరామర్శించిన నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ , సొసైటీ డైరెక్టర్ కిష్ట గౌడ్ జీతయ్య గారి కృష్ణ అవుసుల మల్లేశం పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు అనంతరం శనివారం నాడు ఉప్పు లింగాపూర్ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వికాస్ కు రెండు లక్షల ఎల్ఓసి చెక్కును అందజేశారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం చేస్తున్న పథకాల ద్వారా ప్రతి ఒక్కరికీ సాయం అందేలా చూస్తాం" అని పేర్కొన్నారు.